# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 26-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 274 పేజీలు:6 వెల: రూ.1/-


## భారీ వర్షాలతో పరివాహక రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : మంత్రి సత్యవతి రాథోడ్



మహబూబాబాద్, జులై 25:(నేటినిజం ప్రతినిధి): వర్షాల కారణంగా మహబూబాబాద్ జిల్లాలో పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి . రాత్రి కురిసిన భారీ వర్షానికి పాలేరు వాగు పొంగిపొర్లుతుంది. దీంతో దంతాల పల్లి మండలం పెద్ద ముప్పారం వద్ద లోయర్ బ్రిడ్జి నుంచి నీరు ప్రవహిస్తుండడంతో ఈ రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

జిల్లాలోని మరిపెడ మండలం పురోషోత్తా మాయగూడెం శివారులోని ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మంగళవారం రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్య వతి రాథోడ్ వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరివాహక ప్రాంత రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు ప్రవాహ ఉధృతిని తమకు నివేదించాలని ఆదేశించారు. జిల్లాలోని వట్టి వాగు బ్రిడ్జి పై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో కేసముద్రం గూడూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది .

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి



వరంగల్, జులై 25: జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత 3 రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో 14వ డివిజన్, ఏనమాముల సాఖీ నగర్ లో లోతట్టు వరద ప్రాంతాలను పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా, స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి పరిశీలించారు.

బాధితులతో మాట్లాడి, అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద తగ్గే వరకు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వరద సహాయక తక్షణ చర్యలు చేపట్టాలని, అధికారులు నిరంతరం సమీక్షించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు



హైదరాబాద్, జులై 25: సీఎం కేసీఆర్ దివ్యాంగులకు పెద్దన్నలా మారి జీవితాల్లో వెలుగులు పూయిస్తున్నారు. గతంలో వారు అడగకముందే పెన్షన్‌ను పెంచిన సీఎం కేసీఆర్ తాజాగా మరో వెయ్యి రూపాయలు పెంచి 4,116 చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర సంక్షేమ, దివ్యాంగుల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను హైదరాబాద్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంగళవారం పలువురు దివ్యాంగులు కలిశారు.

ప్రభుత్వం తమకు ఇస్తున్న పెన్షన్ నాలుగు వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగాల్లో, విద్యా సంస్థలోనూ దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత, రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకంలోకలిసి తమకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయించుకోవాలని మంత్రి సూచించారు.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ కార్గిలు నే పరిపంథులు
టూక్కిట్టుగ జేసినపుడు తక్షణ మారిన్
భార్గవులై యెదిరించుచు
మార్గణలను జేసినారు మన సైనికులే!!



(26-7-1999 కార్గిల్ విజయం భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడిన రోజు...)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

# బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వలమైన భవిష్యత్ : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్, జులై 25:రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ఉజ్వలమైన భవిష్యత్ ఉందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కో-ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామకాలనీకి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కురుమ కుటుంబ సభ్యులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, సీఎం కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకెళ్తుందన్నారు. కాలనీ, బస్తీలలో మునుపెన్నడూ లేని విధంగా మౌలిక వసతులు జోరుగా సమకూరుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కొరకు కష్టపడి పని చేయాలన్నారు.

పార్టీలో పని చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. చేస్తున్న అభివృద్ధిని కళ్లారా చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువత బీఆర్ఎస్‌లోకి చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు.

అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తమనెంతో పార్టీవైపు ఆకర్షించేలా చేశాయన్నారు. తమ కాలనీ సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ, సమస్యలు తెలుసుకుంటూ చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి, దూడల శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కవిత సమావేశం



హైదరాబాద్, జులై 25:ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై పలువురు ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మంగళవారం ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ మధుసూదన చారి నేతృత్వంలో విశ్వ బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన పెద్దలతో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు.

బోధన్ నియోజకవర్గంలోని మండలంలో పలు అభివృద్ధి పనులు, నిధుల మంజూరు వంటి అంశాలపై కవితతో ఎమ్మెల్యే షకీల్ చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, సాగునీటి కాలువల అభివృద్ధి పై ప్రభుత్వానికి అందించాల్సిన ప్రతిపాదనలపై మంతనాలు జరిపారు. అలాగే మంత్రి కేటీఆర్ నిజామాబాద్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు షకీల్, గణేష్ తో చర్చించారు. సింగరేణి ప్రాంత నియోజకవర్గాల స్థానిక ఎమ్మెల్యేలతో ఎమ్మెల్సీ కవిత మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కవితను కలుసుకున్నారు.

### నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రభుత్వం నుంచి సాయం కోరుతూ తెలంగాణ ఆటో డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రతినిధులు కవితని కలిసి వినతి పత్రం అందించారు. వారి వినతుల పట్ల కవిత సానుకూలంగా స్పందించారు.

# మణిపూర్ అల్లర్ల ఘటన వెనుక బీజేపీ కుట్ర : వామపక్ష నేతలు ఆరోపణ




హైదరాబాద్, జులై 25: మణిపూర్ అల్లర్ల వెనుక బీజేపీ కుట్ర ఉన్నదని సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు ఆరోపించారు. ఈ దురదృష్ట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ నోరు విప్పకపోవడం అత్యంత దారుణమని అన్నారు. మణిపూర్ అల్లర్లను అరికట్టండి, ప్రజల ప్రాణాలను కాపాడండి, మణిపూర్ బీజేపీ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

నల్ల జెండాలను చేతబూని బీజేపీకి హటావో, దేశ్‌కు బచావో, ఆర్ఎస్ఎస్ బావజాలానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (అఖిప ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కే. నారాయణ, సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎంపీ అజీజ్ పాషాలు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే మణిపూర్ బీజేపీ సీఎం అల్లర్లను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మత ఘర్షణలతో లబ్ధి పొందాలని కుట్ర చేస్తున్న బీజేపీని కేంద్రం నుంచి గద్దె దింపాలని, అందుకు ప్రజాస్వామ్య, లౌకికవాద శక్తులన్నీ ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మణిపూర్ చైన్ ద్వారా ఆయుధాలతో టెర్రరిస్టులు దేశంలోకి చొరబడుతున్నపటికి కేంద్రం, మణిపూర్ బీజేపీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. అల్లర్లను అదుపు చేయాలని ఇప్పటి వరకు ప్రధాని మోదీ కోరలేదన్నారు.

మణిపూర్ భూగర్భ సంపదను కార్పొరేట్ శక్తులకు అంటగట్టారని, అలాగే మణిపూర్‌లో ఉన్న 54 ఎకరాల భూమని అదానీకి అప్పగించారని, అందుకే మణిపూర్‌లో ఘటనను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నర్సింహా, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, వీఎస్ బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశ్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన తదితరులు పాల్గొన్నారు.

### త్వరలో కెసిఆర్ చేతుల మీదుగా మీడియా అకాడమీ భవన ప్రారంభోత్సవం - అల్లం నారాయణ

హైదరాబాద్, జులై 25:హైదరాబాద్‌లోని నాంపల్లి చాపల్ రోడ్డులో పాత ప్రెస్ అకాడమీ స్థానంలో నిర్మించిన మీడియా అకాడమీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైందని మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. మంగళవారం భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్, అశోక్ రెడ్డి ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. త్వరలో మీడియా అకాడమీ భవనం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకుంటామని తెలిపారు. వేయి గజాల స్థలంలో నాలుగు అంతస్తుల్లో 29548 చదరపు అడుగుల్లో కార్పొరేట్ భవనంలా నిర్మించారన్నారు. భవనం ప్రారంభోత్సవానికి విచ్చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ కోరినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాత అకాడమీ భవనంలో ఫిబ్రవరి 2015లో జరిగిన అకాడమీ మొదటి సర్వసభ్య సమావేశంలో కొత్త భవనం నిర్మించాలని సూచించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో 2017లో భవన నిర్మాణానికి 15 కోట్లు విడుదల చేశారని, ముఖ్యమంత్రి కేసీఆర్ కర్త, కర్మ, క్రియగా ఈ భవనం రూపుదిద్దుకుందన్నారు. భవనంలో జర్నలిస్టుల కోసం నాలుగు తరగతి గదులు, కార్యాలయ సిబ్బంది కోసం ఒక అంతస్తు. రెండంతస్తుల్లో కలిపి 250 మంది కూర్చునే సామర్థం గల ఆడిటోరియం, గ్రంథాలయం, చైర్మన్, తదితరులకు ప్రత్యేక గదులు నిర్మించారని వివరించారు.

# దిశానిర్దేశం లేని విపక్ష పార్టీలు

**-దేశం పేరును వాడుకుని ప్రజల్ని తప్పుదోవ పట్టించలేరు**
**-ఓడిపోయి, అలసిపోయి, ఆశలేని మిగిలిపోయిన విపక్షాలు**
**-విపక్షాల పై నిప్పులు చెరిగిన ప్రదాని మోడీ**

న్యూఢిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఇటీవల విపక్ష పార్టీలు తమ కూటమి పేరును ఇండియాగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇండియా అంటే ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇన్‌క్లూజివ్ అలియన్స్. మొత్తం 26 విపక్ష పార్టీల కలయికే ఇండియా అని ఇటీవల జరిగిన బెంగుళూరు భేటీలో కాంగ్రెస్ నేత ఖర్గే పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే కొత్తగా ఏర్పడిన ఇండియా కూటమిని ప్రధాని మోదీతీవ్రంగా విమర్శించారు. విపక్ష పార్టీలు దిశానిర్దేశం లేకుండా ఉన్నాయన్నారు.

ఇండియన్ ముజాహిద్దిన్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి సంస్థల్లోనూ ఇండియా పేరు ఉందని మోదీ ఆరోపించారు. ఇంతగా దిశలేని విపక్షాన్ని ఎప్పుడూ చూడలేదని ప్రధాని మోదీ ఇవాళ జరిగిన బీజేపీ భేటీలో పేర్కొన్నారని సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఈస్ట్ ఇండియా కంపెనీ లాంటి పార్టీలను కూడా విదేశీయులు ప్రారంభించినట్లు ప్రధాని మోదీ విమర్శించారు. దేశం పేరును వాడుకుని ప్రజల్ని తప్పుదోవ పట్టించలేరని ప్రధాని ఆరోపించారన్నారు. ఓడిపోయి, అలసిపోయి, ఆశలేని పార్టీలుగా విపక్షాలు మిగిలిపోయినట్లు ప్రధాని పేర్కొన్నారు.

## కేంద్ర సర్కార్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనలో విపక్షాలు




న్యూఢిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో రగడ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ప్రధాని మోదీ ఉభయసభల్లో మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. అయితే ఆయన మౌనం వీడకపోవడం పట్ల ఆగ్రహంగా ఉన్న విపక్షాలు.. లోక్‌సభలో కేంద్ర సర్కార్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇండియా పేరుతో కూటమిగా మారిన విపక్ష పార్టీలు ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మణిపూర్ అంశం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం వస్తోంది. ఈ నేపథ్యంలో విపక్ష కూటమి ఇండియా కూడా భారీ ఎత్తున నిరసన ప్రదర్శనకు సిద్ధమైంది. ఇవాళ బీజేపీ పార్లమెంటరీ పార్టీలో విపక్ష పార్టీలపై ప్రధాని మోదీ ఫైర్ అయినట్లు తెలుస్తోంది. విపక్షాలకు చెందిన కొందరు ఎంపీలు.. పార్లమెంట్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద గత రాత్రి నుంచి ధర్నా కొనసాగిస్తున్నారు. మూడవ రోజు పార్లమెంట్‌లో జరిగిన పరిణామాలను వాళ్లు తప్పుపడుతున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌పై సెషన్ మొత్తం సస్పెన్షన్ విధించడంతో ఆయన అక్కడే ధర్నా చేస్తున్నారు. నిరసన చేపడుతున్న సంజయ్ సింగ్‌కు బీఆర్ఎస్ మద్దతు ఇస్తోంది.

## మణిపూర్ అల్లర్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్టేట్‌మెంట్ ఇవ్వాలి



న్యూఢిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : మణిపూర్ అల్లర్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్టేట్‌మెంట్ ఇవ్వాలని.. మణిపూర్ ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపాలని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో మణిపూర్ అల్లర్లపై చర్చ జరపాలని రాజ్యసభ ఎంపీలకు బీఆర్ఎస్ పార్టీ విప్ జారీ చేసినట్లు తెలిపారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మణిపూర్, ఢిల్లీ ఆర్డినెన్సుపై వాయిదా తీర్మానం ఇచ్చారని... దానికే ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను చైర్మన్ సస్పెండ్ చేశారన్నారు. ఆప్ ఎంపీకి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ మణిపూర్ అంశంపై చర్చించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడి దేశం మొత్తం చూసిందన్నారు. వరుసగా మణిపూర్ అంశంపై వాయిదా తీర్మానం ఇస్తున్నామని చెప్పారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సహితం కేంద్ర ప్రభుత్వాన్ని మణిపూర్ అంశాన్ని పరిశీలించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మొండి మైఖరి అవలబిస్తోందని విమర్శించారు. దేశంలో అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు .తెలంగాణ నుంచి హిమాచల్ వరకు వరదలు ఉన్నాయని..వాటి పైన కూడా చర్చించాలన్నారు.


ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో
**మహాకవి సినారె కళాపీఠం**
సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ



పద్మభూషణ్, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత
మహాకవి డా॥ సి.నారాయణ రెడ్డి గారి
92 వ జయంతి సందర్భంగా
తెలంగాణ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాల ప్రదానం

ముఖ్య అతిథి : డా॥ సి. లక్ష్మారెడ్డి గారు
మాజీ మంత్రివర్యులు, జడ్చర్ల శాసనసభ్యులు
సభాధ్యక్షులు : డా॥ నందిని సిధారెడ్డి గారు ప్రముఖకవి
తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు
గౌరవ అతిథి : శ్రీ బాద్మి శివకుమార్ గారు
తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి అధ్యక్షులు
ఆత్మీయ అతిథి : శ్రీమతి చిగుళ్ళపల్లి పద్మలీల గారు
అధ్యక్షులు, జాతీయ సాహిత్య పరిషత్తు, జడ్చర్ల
సభా సమన్వయం డా॥ పోరెడ్డి రంగయ్య గారు
అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ

వేదిక: ప్రేమ్‌రంగా గార్డెన్స్, గంగాపురం రోడ్, జడ్చర్ల
తేది: 30-07-2023 (ఆదివారం) సమయం: ఉ॥ 10.00 గం॥లకు

ఆహ్వానించువారు
మల్లెకేడి రాములు అధ్యక్షులు
మహాకవి సినారె కళాపీఠం సెల్: 8897726645

ప్రత్యేక పురస్కార స్వీకర్తలు
శ్రీ సుదర్శనం వేణుశ్రీ గారు
డా॥ రాయారావు సూర్యప్రకాశ్ రావు గారు

తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి జిల్లాల వారీగా
పురస్కార స్వీకర్తలు

| | |
|---|---|
| నల్లగొండ | : శ్రీ గురిజాల రామశేషయ్య గారు |
| కరీంనగర్ | : డా॥ మచ్చ హరిదాసు గారు |
| వరంగల్ | : డా॥ టి. శ్రీరంగస్వామి గారు |
| మెదక్ | : శ్రీ కందుకూరి శ్రీరాములు గారు |
| ఖమ్మం | : శ్రీ ఎన్.సిహెచ్. చక్రవర్తి గారు |
| నిజామాబాద్ | : శ్రీమతి పొద్దుటూరి మాధవీలత గారు |
| హైదరాబాద్ | : శ్రీ కొరుప్రోలు మాధవరావు గారు |
| మహబూబ్‌నగర్ | : శ్రీ ఎస్వీ. రఘువీర్‌ప్రతాప్ గారు |
| రంగారెడ్డి | : శ్రీ తగుళ్ళ గోపాల్ గారు |
| ఆదిలాబాద్ | : శ్రీ తోకల రాజేశం గారు |

" అక్షరం ఉదయించాలి, ఒంటిమీద చెమట బిందువులా, కవిత్వం ప్రసరించాలి, ప్రాణ వాయువుల్లో స్నానం చేసి, కురులార్చుకునే ప్రభాత కిరణంలా. "
- సినారె

# త్రివిధ రక్షణ దళాల పోరాట పటిమకు నిదర్శనం కార్గిల్ విజయం..!

(26 జూలై 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా)

1971 ఇండో–పాక్ యుద్ధానంతరం భారతదేశ త్రివిధ సాయుధ బలగాలు ఎదుర్కొన్న ప్రత్యక్ష పోరును కార్గిల్ యుద్ధంగా పేర్కొంటాం. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతంలోని కార్గిల్–ద్రాస్ సెక్టార్ సరిహద్దు ప్రాంతాల్లో ఇండియా, పాకిస్థాన్‌లు స్థావరాలను ఏర్పరచుకొని తమ తమ భూభాగాలను కాపాడుకోవడం అనాదిగా జరుగుతోంది. పాకిస్థాన్ కుయుక్తులు, ఉగ్రమూకల మతిలేని అక్రమ చొరబాటు చేష్టలతో నిత్యం పక్కలో బల్లెంలా ఉద్రిక్త వాతావరణాన్ని కల్పిస్తూనే, దేశాన్ని అస్థిర పరిచేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాయి. 1998లో ఇండియా, పాకిస్థాన్‌లు అణుపరీక్షలు చేయడం, సరిహద్దుల్లో శాంతి స్థాపనకు 1999 లాహోర్ డిక్లరేషన్‌లో సంతకాలు చేసినా పరిస్థితులేమీ మెరుగు పడలేదు. 1998–99 శీతాకాలంలో పాకిస్థానీ సాయుధ దళాలు, పాక్ పారామిలటరీ బలగాలు, ఉగ్రవాదులు వాస్తవాధీన రేఖ (లైన్ ఆఫ్ కంట్రోల్, యల్‌ఓసి) దాటే ప్రయత్నాలు చేయడంతో రెండు దేశాల మధ్య తీవ్రంగా సంక్షోభం ముదిరింది.

## కార్గిల్ పోరు:

కాశ్మీరీ సమస్యకు పరిష్కారం కోరుకుంటూ, భారత్‌ను ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో కాశ్మీర్– లధక్‌ల మధ్య సంబంధాన్ని తెంచటానికి పాకిస్థాన్ 'ఆపరేషన్ బద్రీ' పేరుతో విఫలయత్నం చేసింది. ఈ దుశ్చర్యలు కొందరు ఉగ్రవాదులు చేస్తుండవచ్చని భావించిన భారత రక్షణశాఖ కొంత అలసత్వం ప్రదర్శించింది. పాకిస్థానీ సైన్యం భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నదని గుర్తించిన మన రక్షక దళాలు 'ఆపరేషన్ విజయ్ (కార్గిల్ వార్ లేదా కార్గిల్ కాన్ఫ్లిక్ట్)' పేరుతో 2 లక్షల సైన్యాన్ని రంగంలోకి దించడంతో 'కార్గిల్ యుద్ధం' ప్రారంభమైంది. రెండు మాసాల భీకర పోరులో కొద్ది మంది మన వీరజవానుల ప్రాణత్యాగంతో, 26 జూలై 1999న విజయాన్ని అందించి, 'టైగర్ హిల్'పై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేశారు. 03 మే 1999న ప్రారంభమైన 'ఆపరేషన్ సఫేద్ సాగర్' రహస్య కోడ్‌తో జరిగిన కార్గిల్ యుద్ధం 2 నెలల, 3 వారాల, 2 రోజుల్లో దిగ్విజయంగా ముగిసింది. ఈ యుద్ధంలో 1,200లకు పైగా పాక్ సైనికులు/ ఉగ్రవాదులు మరణించగా, 1000కి పైగా గాయపడ్డారు. భారత సైన్యంలో 527 మరణించగా, 1,363 మంది గాయపడ్డారు. అతి ఎత్తైన మంచు పర్వతాల్లో అనేక ప్రతికూలతలను తట్టుకొని భారత సైన్యం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంతో భారత త్రివిధ దళాల పోరాట పటిమ ప్రపంచ దేశాలకు పూర్తిగా అర్థం అయ్యింది.

## కార్గిల్ వార్ హీరోస్:

26 జూలై రోజున భరతజాతి 'కార్గిల్ వార్ హీరోస్' సాహసాలను గుర్తు చేసుకుంటూ, ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకు దేశభక్తితో ఘన నివాళులు అర్పించడం, క్యాండిల్ ర్యాలీలు నిర్వహించడం, ఇండియా గేట్ సమీపాన అమర్ జవాన్ జ్యోతి వద్ద నివాళులు అర్పించడం, మాజీ సైనికులు/ సర్వీస్‌లో ఉన్న జవాన్లను సన్మానించడం దేశవ్యాప్తంగా పవిత్ర కార్యంగా జరుగుతున్నది. విద్యార్థుల్లో దేశభక్తిని నింపగలిగే కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి. ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని మన రక్షక బలగాలకు కృతజ్ఞతలను సవినయంగా, సగర్వంగా తెలియజేయాలి. అత్యంత ప్రతికూల వాతావరణం, ఎత్తైన మంచు కొండలు, సహజ హిమగిరుల అవరోధాల నడుమ జరిగిన ఈ యుద్ధంలో మన వీర జవాన్లు జాతి కోసం ప్రాణాలర్పించడం మనందరికీ ఆదర్శం కావాలి. భరతమాత స్వేచ్ఛ కోసం ప్రాణాలను సహితం తృణప్రాయంగా అర్పించగలగడం త్యాగానికే మరో నిర్వచనంగా నిలుస్తున్నది. అమర జవాన్లకు ప్రగాఢ నివాళులు అర్పిస్తూ జై జవాన్, జై కిసాన్ అని దిక్కులు పిక్కటిల్లేలా నినదిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# రాష్ట్రపతిని కలిసిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రొబేషనర్లు, ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ అధికారులు/శిక్షణలో ఉన్న అధికారులు

న్యూఢిల్లీ, జులై 25:ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (2022 బ్యాచ్) ప్రొబేషనర్లు, ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (2018, 2022 బ్యాచ్) అధికార్లు/శిక్షణలో ఉన్న అధికార్లు ఈ రోజు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి, భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును కలిశారు.

ప్రపంచ నాయకత్వ పాత్రను భారత్ చేజిక్కించుకుంటున్న ప్రస్తుత నేపథ్యంలో ప్రజా సేవకులుగా మీ ప్రయాణం ప్రారంభమైందని అధికార్లకు రాష్ట్రపతి చెప్పారు. తన సాంస్కృతిక వైభవం, సాంకేతికత పురోగతితో ప్రపంచ దృష్టిని భారతదేశం ఆకర్షిస్తోందన్నారు. సాంకేతికత, సంప్రదాయాలు కలిసికట్టుగా ముందుకు సాగుతాయని మన దేశం నిరూపించిదన్నారు.

అందించే సేవలు, సౌకర్యాలు పర్యావరణ అనుకూలంగా, స్థిరంగా ఉండేలా చూడటం ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ అధికార్ల కర్తవ్యం అని రాష్ట్రపతి గుర్తు చేశారు. సుపరిపాలనకు సాంకేతికత బాగా ఉపయోగపడుతుందని, సాంకేతికత నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ ఉండాలని సూచించారు. సమర్థవంతమైన పరిపాలన, రక్షణ భూముల నిర్వహణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధ్యమైనంత వరకు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రొబేషనర్లకు కూడా రాష్ట్రపతి కొన్ని సూచనలు చేశారు. అడవులు, వాటిలో బతికే వన్యప్రాణులు మన దేశానికి అమూల్యమైన వనరులు, వారసత్వ సంపద అని చెప్పారు. పర్యావరణ క్షీణత, అటవీ విస్తీర్ణం తగ్గిపోవడం, వాతావరణ మార్పులు వంటి సమస్యలు ప్రపంచ దేశాల ఒప్పందాల్లో కీలక దశలో ఉన్నాయని చెప్పారు. అందుకే, పర్యావరణ పరిరక్షణకు 21వ శతాబ్దానికి కీలకంగా మారిందని అన్నారు. భారతదేశం, ప్రపంచానికి "లైఫ్" (లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) అనే మంత్రాన్ని అందించిందన్నారు. ఈ మంత్రాన్ని అమలు చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేయాలని ప్రొబేషనర్లకు రాష్ట్రపతి సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ఐసిఎఓ అభివృద్ధి చేసిన మార్గదర్శకాలను స్వీకరించిన డిజిసిఎ

న్యూఢిల్లీ, జులై 25:ఎఫ్ యు ఎ కింద గగరతలాన్నిఎఎఐ అనుకూల పరిచిన ఫలితం కర్బన ఉద్గారాలు తగ్గాయి.

భారత్ ఐసిఎఓ సభ్యదేశమైనందున, 2027 నుంచి సిఒఆర్‌ఎస్‌ఐఎ దశకు తప్పనిసరిగా కట్టుబడి ఉండవలసిన బాధ్యతను కలిగి ఉంది.

నిలకడైన విమానయాన పద్ధతులను ప్రోత్సహించేందుకు, విమానయాన రంగం నుంచి హరిత వాయు ఉద్గారాలను తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలలో –

తన ప్రమాణాలు, సిఫార్సు చేసిన పద్ధతులు (ఎస్ ఎఆర్‌పి)ల ద్వారా అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసిఎఓ) పర్యావరణ పరిరక్షణ కోసం అభివృద్ధి చేసిన మార్గదర్శకాలను డిజిసిఎ అనుసరించి, పౌర విమానయాన నిబంధనల (సిఎఆర్) ను జారీ చేసింది.

విమానయాన రంగంలో డీకార్బొనైజేషన్ లక్ష్యాలను సాధించడం కోసం పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ (ఎంఒపి ఓ ఎన్‌జి) దేశంలో స్వచ్ఛ ఇంధనాల వినియోగాన్ని దేశంలో ప్రోత్సహించేందుకు బయో–ఎటిఎఫ్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు బయో– ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ (ఎటిఎఫ్) కార్యక్రమానికి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఉల్లేఖన నిబంధనలలో ముడి సరుకు ఉత్పత్తి/ డిమాండ్, సాంకేతికత, బిఐఎస్ ప్రమాణాలు, ఇంజిన్ పనితీరుపై ప్రభావాలు తదితరాలు ఉన్నాయి. తన సిఫార్సులతో కమిటీ ఈ నివేదికను ఎంఒపి ఓఎన్‌జికి సమర్పించింది.

సూచిత కార్యకలాపాలు కలిగిన నూతన విమానాశ్రయాలు (బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్)ల ఆపరేటర్లకు, నూతనంగా నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల డెవలపర్లకు ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఎసిఐ/ ఐఎస్ ఓ 14064 నియమిత ధృవీకరణకర్తలు) నుంచి అక్రెడిటేషన్ పొందేందుకు కర్బన్ న్యూట్రాలిటీ (కర్బన సమతుల్యత)ను, నికర సున్నా లక్ష్యాలను సాధించే దిశగా పని చేయడమే కాకుండా, కర్బన్ నిర్వహణ ప్రణాళికలతో పాటు కార్బన్‌ను మితం చేసే చర్యలను చేపట్టవలసిందిగా పౌర విమానయాన మంత్రిత్వ శాఖ లేఖ రాసింది.

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఉనికిలో ఉన్న ప్రారంభం కానున్న విమానాశ్రయ ప్రాజెక్టులలో ఇంధన సాంద్రతను తగ్గించే లక్ష్యంతో ఇంధన సాంద్రత డేటాను ప్రచురించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు కార్బన్ న్యూట్రాలిటీ పట్ల అవగాహన కల్పించడానికి ప్రవేశ/ నియామక శిక్షణా కార్యక్రమంలో భాగంగా శిక్షణా మాడ్యూల్‌ను సృష్టించింది.

భారతవైమానిక దళంతో సంప్రదించి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫ్లెక్సిబుల్ యూజ్ ఆఫ్ ఎయిర్‌స్పేస్ ( గగనతలాన్ని సరళంగా వినియోగించడం) కింద గగనతల వినియోగాన్ని అనుకూలం చేసింది. ఫలితంగా కర్బన (సిఒ2) ఉద్గారాలు తగ్గాయి.

ఐసిఎఓ ఆకాంక్షిత లక్ష్యమైన కర్బన తటస్థ వృద్ధిని 2020 నుంచి సాధించేందుకు, ఐసిఎఓ అంతర్జాతీయ విమానయాన నుంచి కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు కర్బన ఆఫ్ సెట్టింగ్ తగ్గింపు పథకాన్ని (సిఒఆర్‌ఎస్‌ఐఎ కోసం మార్కెట్ ఆధారిత ప్రమాణాల కార్బన్ ఆఫ్ సెట్టింగ్ తగ్గింపు వథఖాన్ని స్వీకరించింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసిఎఓ)లో సభ్యదేశంగా ఉన్న భారతదేశం 2027 నుంచి సిఒఆర్ఎస్ఎఐ తప్పనిసరి అవస్థను పాటించాల్సిన బాధ్యతను కలిగి ఉంది.

ఈ సమాచారాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు సోమవారం లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ వివరించారు.

# దేశంలో 21 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు సూత్రప్రాయ ఆమోదం

న్యూఢిల్లీ, జులై 25:భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 21 కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటుకు 'సూత్రప్రాయ' ఆమోదం తెలిపింది. ఇందులో గోవాలోని మోపా, మహారాష్ట్రలోని నవీ ముంబై, షిర్డీ మరియు సింధుదుర్గ్, కర్ణాటకలోని కలబురగి, విజయపుర, హసన్ మరియు శివమొగ్గ, మధ్యప్రదేశ్‌లోని దబ్రా (గ్వాలియర్), ఉత్తరప్రదేశ్‌లోని కుషినగర్, నోయిడా (జెవెర్), గుజరాత్‌లోని ధోలేరా మరియు హిరాసర్, పుదుచ్చేరిలోని కరైకల్, ఆంధ్రప్రదేశ్‌లోని దగదర్తి, భోగాపురం మరియు ఓర్వకల్ (కర్నూలు), పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్, సిక్కింలోని పాక్యోంగ్, కేరళలోని కన్నూర్ మరియు అరుణాచల్ ప్రదేశ్‌లోని హోలోంగి (ఇటానగర్) ఉన్నాయి. వీటిలో 11 గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు. దుర్గాపూర్, షిర్డీ, కన్నూర్, పాక్యోంగ్, కలబురగి, ఓర్వకల్ (కర్నూల్), సింధుదుర్గ్, ఖుషీనగర్, ఇటానగర్, మోపా మరియు శివమొగ్గలో కార్యరూపందాల్చాయి.

ప్రతిపాదన దశలో పరందూర్ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం..

తమిళనాడులోని కాంచీపురం జిల్లా పరందూర్ వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధి కోసం మొదటి దశ క్లియరెన్స్ అంటే 'సైట్ క్లియరెన్స్' మంజూరు కోరుతూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పౌర విమానయాన మంత్రిత్వ శాఖ (ఎంఓసీఏ)కి దరఖాస్తును సమర్పించింది.

జీఎఫ్ఏ పాలసీ ప్రకారం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీసీజీఏ) మరియు మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ (ఎంఓడీ) వారి అభిప్రాయాల నిమిత్తం ఈ ప్రతిపాదనలు పంపబడినాయి. వాటాదారులతో ఈ సంప్రదింపులు పూర్తయిన తర్వాత, సైట్ క్లియరెన్స్ అవార్డుకు సంబంధించి వారి సిఫార్సు కోసం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలపై స్టీరింగ్ కమిటీ ముందు ప్రతిపాదన తీసుకురాబడుతుంది.

జీఎఫ్ఏ పాలసీ, 2008 ప్రకారం, ప్రాజెక్ట్ యొక్క నిధులు, భూసేకరణ, ఆర్‌డఆర్ మొదలైనవాటితో సహా విమానాశ్రయ ప్రాజెక్టుల అమలు బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వంతో సహా సంబంధిత విమానాశ్రయ డెవలపర్‌పై ఉంటుంది (ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ ప్రతిపాదకుడు అయితే). విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన కాలక్రమం సంబంధిత విమానాశ్రయ డెవలపర్‌లచే భూసేకరణ, తప్పనిసరి అనుమతులు, అడ్డంకులను తొలగించడం, ఫైనాన్షియల్ క్లోజర్స్ మొదలైన వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖలోని సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె. సింగ్ (రిటైర్డ్) ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# జీఎఫ్ఏ విధానం 2008 ప్రకారం ఈశాన్య ప్రాంతంలో రెండు గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణం

న్యూఢిల్లీ, జులై 25:ఉడాన్ పథకం కింద, ఈశాన్య ప్రాంతంలో 10 విమానాశ్రయాల ప్రారంభం/ పునరుద్ధరణ జరిగింది.

దేశంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి విధానాలు, నిబంధనలను నిర్దేశించే గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల విధానం (జీఎఫ్ఏ) 2008ను భారత ప్రభుత్వం రూపొందించింది. ఇది రెండు దశల ప్రక్రియ. మొదట 'భూ అనుమతులు', ఆ తర్వాత 'సూత్రప్రాయ ఆమోదం' ఉంటాయి.

జీఎఫ్ఏ విధానం 2008 కింద, అసోంలోని డోలులో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం అభివృద్ధికి 'భూ అనుమతులు' మంజూరు కోసం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు ఒక దరఖాస్తు సమర్పించింది. జీఎఫ్ఏ పాలసీ ప్రకారం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), రక్షణ మంత్రిత్వ శాఖ సహా సంబంధిత వాటాదార్లకు ఈ ప్రతిపాదన పంపడం జరిగింది. వాటాదార్లతో సంప్రదింపులు పూర్తయిన తర్వాత, భూ అనుమతుల మంజూరుకు సంబంధించిన సిఫార్సు కోసం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల స్టీరింగ్ కమిటీ ముందు ఈ ప్రతిపాదనను ఉంచాలి.

జీఎఫ్ఏ పాలసీ 2008 ప్రకారం, ప్రాజెక్ట్ నిధులు, భూ సేకరణ, ఆర్‌డఆర్ సహా విమానాశ్రయ ప్రాజెక్టుల అమలు బాధ్యత సంబంధిత విమానాశ్రయ అభివృద్ధి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై (ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తే) ఉంటుంది. భూ సేకరణ, తప్పనిసరి అనుమతులు పొందడం, అడ్డంకులు అధిగమించడం, ఆర్థికాంశాలు వంటి వివిధ అంశాలపై విమానాశ్రయాల నిర్మాణం ఆధారపడి ఉంటుంది.

ఈశాన్య ప్రాంతంలోని పాక్యాంగ్, ఇటానగర్‌లో (హ్పాల్లోంగి) గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను జీఎఫ్ఏ విధానం 2008 కింద నిర్మించడం జరిగింది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ అనుసంధాన పథకం (ఆర్‌సీఎస్) ఉడాన్‌ను (ఉడే దేశ్ కా ఆమ్ నాగ్రిక్) 21–10–2016న ప్రారంభించింది. ఈశాన్య ప్రాంతం సహా దేశంలోని అన్ని ప్రాంతాలకు విమాన రాకపోకలు కల్పించేందుకు, ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది.

ఉడాన్ పథకం కింద, ఈశాన్య ప్రాంతంలోని పస్సిఘాట్, తేజు, ఇటానగర్ (హోలోంగి), జోర్హాట్, లీలాబరి, రూప్సీ, తేజ్‌పూర్, షిల్లాంగ్ (బారాపాని), దిమాపూర్, పాక్యాంగ్‌లో 10 విమానాశ్రయాలు ప్రారంభమయ్యాయి/పునరుద్ధరించడం జరిగింది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జనరల్ (డాక్టర్) వి.కె.సింగ్ (విశ్రాంత) ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

# సేవ్ అమరావతి పాదయాత్ర.. హైదరాబాద్ నుంచి ఏపీకి



అమరావతి, జులై 25: 'జై అమరావతి, సేవ్ అమరావతి' నినాదంతో హైదరాబాద్ నుంచి ఏపీలోని అమరావతికి పాదయాత్ర చేపట్టిన అమరావతి పరిరక్షణ సంఘం అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావుకు తుమ్మలపాలెం గుంటుపల్లి నేతలు మంగళవారం ఉదయం స్వాగతం పలికారు. పాదయాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు కొద్ది సేపు పాదయాత్ర చేశారు.

తుమ్మలపాలెం, గుంటుపల్లి, నల్లకుంట గ్రామాల మీదుగా మరికొద్దిసేపట్లో పాదయాత్ర గొల్లపూడి చేరుకొనుంది.

గొల్లపూడి లో అల్పాహారం అనంతరం విజయవాడ నగరంలోకి ప్రవేశించనున్న 'జై అమరావతి, సేవ్ అమరావతి' పాదయాత్ర కోసం రహదారి పొడుగునా ప్రజలు స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.

# మైనర్ బాలిక కుటుంబాన్ని పరామర్శించిన ఏపీ హోం మంత్రి



అమరావతి, జులై 25: కృష్ణా జిల్లాలో జరిగిన బాలిక ఇన్సిడెంట్ విషయంలో ఏపీ హోంమంత్రి తానేటీ వనిత స్పందించారు. పామర్రు మండల పరిధిలోని నీ భాను పూడి గ్రామంలో ఒక మైనర్ బాలిక అత్యాచారానికి గురై చనిపోయింది ఆ కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, గృహనిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్, కలెక్టర్ రాజబాబు, ఎమ్మెల్యే అనిల్ కుమార్, తో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పి పది లక్షల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదని ఆమె ఆవేదన వెలిబుచ్చారు నిందితులను వదిలేది లేదని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు ఇలాంటి సంఘటనలను ప్రతి పక్షం రాజకీయం చేయకూడదని ఇతవు పలికారు ఎమ్మెల్యే అనిల్ మేము ఆ కుటుంబానికి అండగా ఉంటామని మైనర్ బాలిక తల్లిదండ్రులను ఓదార్చారు

# వాటాదారుల అభిప్రాయ సేకరణ కోసం ముసాయిదా టెలికమ్యూనికేషన్ కన్స్యూమర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్

న్యూఢిల్లీ, జులై 25:టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఈరోజు వాటాదారుల నుంచి అభిప్రాయ సేకరణ కోసం ముసాయిదా టెలికమ్యూనికేషన్ కన్స్యూమర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఆరవ సవరణ) రెగ్యులేషన్, 2023ని విడుదల చేసింది.

జూన్ 15, 2007న ట్రాయ్ టెలికమ్యూనికేషన్ కన్స్యూమర్స్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ రెగ్యులేషన్స్, 2007 ని(6 ఆఫ్ 2007) నిఇకపై ప్రిన్సిపల్ రెగ్యులేషన్స్‌గా సూచిస్తారురిని తెలియజేసింది.

టిసిఈపిఎఫ్ ద్వారా వచ్చే ఆదాయం వినియోగదారులకు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి వినియోగదారుల ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు, సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, విద్యా మరియు అవగాహన మెటీరియల్‌ని అభివృద్ధి చేయడం వంటి కార్యకలాపాలను చేపట్టడానికి ఉపయోగించబడుతుంది. నిబంధనల ప్రకారం టెలికమ్యూనికేషన్ వినియోగదారుల విద్య మరియు రక్షణ నిధి (ఇకపై "సియుటిసిఈఎఫ్"గా సూచిస్తారు) సెటప్ యొక్క వినియోగం కోసం కమిటీ ద్వారా కార్యకలాపాలు ప్రణాళిక చేయబడ్డాయి.

ఖాతాల తయారీ, నిర్వహణ ఆడిట్ కోసం మరియు సియుటిసిఈఎఫ్ సమావేశాలకు హాజరు కావడానికి వినియోగదారుల సమూహాల ప్రతినిధుల భాగస్వామ్యం కోసం టిసిఈపిఎఫ్ నుండి ఖర్చు చేయాల్సి ఉంటుందని మరియు నిబంధనలు అవసరమని అథారిటీ గమనించింది. దీని ప్రకారం, ప్రధాన నిబంధనలలోని రెగ్యులేషన్ 06 మరియు 13లో సవరణలు ప్రతిపాదించబడ్డాయి.

టిసిఈపిఎఫ్ నిర్వహించబడుతున్న కార్పొరేషన్ బ్యాంక్ 2020 సంవత్సరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయబడింది.

ఇంకా, వినియోగదారుల రక్షణ చట్టం, 1986 (68 ఆఫ్ 1986) వినియోగదారుల రక్షణ చట్టం, 2019 (35 ఆఫ్ 2019) ద్వారా రద్దు చేయబడింది. అందువల్ల, ప్రధాన నిబంధనలలో సంబంధిత నిబంధనలను మార్చడానికి సవరణలు చేయబడ్డాయి.

డ్రాఫ్ట్ రెగ్యులేషన్ ట్రాయ్ వెబ్‌సైట్ www.trai.gov.in లో అందుబాటులో ఉంటుంది మరియు ఆగస్టు 14, 2023 వరకు వాటాదారుల అభిప్రాయాల కోసం తెరవబడుతుంది.

# యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో భారతదేశంలోని 40 ప్రదేశాలు

న్యూఢిల్లీ, జులై 25:జాతీయ పరిరక్షణ విధానం 2014 ప్రకారం, కేంద్ర రక్షిత స్మారక చిహ్నాల పరిరక్షణ కోసం సొంత మార్గదర్శకాలను భారత పురావస్తు విభాగం (ఏఎస్ఐ) అనుసరిస్తుంది. భారత పురావస్తు విభాగం పరిధిలో 3,696 కేంద్ర రక్షిత స్మారక చిహ్నాలు/ప్రాంతాలు ఉన్నాయి.

అవసరం, వనరుల లభ్యత ప్రకారం స్మారక చిహ్నాలు/ప్రాంతాల పరిరక్షణ జరుగుతుంది.

ప్రస్తుతం, యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో భారతదేశంలోని 40 ప్రాంతాలు ఉన్నాయి. యునెస్కో తాత్కాలిక జాబితాలో 52 ప్రాంతాలు (2022లో 6 ప్రాంతాలు చేరాయి) ఉన్నాయి.

నిబంధన ప్రకారం, ఏదైనా ఒక ప్రాంతాన్ని ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడానికి ఒక ముందు తాత్కాలిక జాబితాలో చేరుస్తారు. తాత్కాలిక జాబితాను పెంచడం ఒక నిరంతర ప్రక్రియ. యునెస్కో కార్యాచరణ మార్గదర్శకాలు 2021 ప్రకారం, ప్రతి సంవత్సరం ఒక సాంస్కృతిక లేదా సహజ ఆస్తిని మాత్రమే ప్రతిపాదించగలం. ఒక ప్రాంతాన్ని జాబితాలో చేర్చడానికి తగిన ప్రమాణాలను నెరవేర్చాలి.

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ఈ రోజు లోక్‌సభలో ఈ సమాధానం ఇచ్చారు.

# ప్రధానమంత్రి గతిశక్తి, జాతీయ లాజిస్టిక్ విధానంపై తూర్పు జోనల్ సదస్సు

న్యూఢిల్లీ, జులై 25:ప్రధాన మంత్రి గతిశక్తి, జాతీయ లాజిస్టిక్ విధానంపై తూర్పు జోనల్ సదస్సు 16.02.2023లో భువనేశ్వర్ లో జరిగింది. ఈ సదస్సు లక్ష్యం, లాజిస్టిక్స్ మౌలికసదుపాయాల రంగంలో సమన్వయంతో కూడిన అభివృద్ధిని సాధించడం, సమీకృత ప్రణాళిక, వివిలలధ మంత్రిత్వశాఖలు, వివిధ విభాగాలు, రాష్ట్రాలు పరిశ్రమలను సమన్వయ పరచడం. అందులోనూ ప్రత్యేకించి ఒడిషా, జార్ఖండ్ , పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలపై ప్రత్యేక శ్రద్ధచూపడం దీని లక్ష్యం .అలాగే లాజిస్టిక్ సమర్థత పెంపు, లాజిస్టిక్‌ల ఖర్చు తగ్గింపు కూడా ఇందులో ఉంది.పి.ఎం. గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ పోర్టల్ అనేది ఒక డిజిటల్ ప్లాట్‌ఫారం. దీనిని భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఒడిషా, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమీకృత ప్రణాళిక, సమన్వయం, దేశంలో మౌలికసదుపాయాల ప్రాజెక్టుల అనుసంధానత ఇందులో ఇమిడి ఉన్నాయి. ఈ సమాచారాన్నఇ కేంద్ర బొగ్గు,గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# ఈశాన్య ప్రాంతానికి సామర్థ్యాన్ని పెంపొందించే పథకం

న్యూఢిల్లీ, జులై 25:ఈశాన్య ప్రాంత సామర్థ్య పెంపు పథకం నైపుణ్యాభివృద్ధి - వ్యవస్థాపకత్వ మంత్రిత్వ శాఖ (ఎం ఎస్ డి అండ్ ఇ ) పథకం. అస్సాంలోని గౌహతిలో ఉన్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ ప్రిన్యూర్షిప్ (ఐఐఇ) ద్వారా ఈ పథకం అమలు జరుగుతోంది. ఇది ఎం ఎస్ డి అండ్ ఇ కి చెందిన స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ. క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వివిధ సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుస్తారు:

అసంఘటిత సంరక్షణ అందించే సేవా పరిశ్రమను ఫార్మల్ సర్వీస్ సెక్టార్ పరిశ్రమగా మార్చడానికి, ఎన్ఇఆర్ కు చెందిన వృద్ధులు, అవసరమైన జనాభాకు అధికారిక సంరక్షణ సేవలను అందించడానికి సరైన ఏర్పాటు కోసం, ఈశాన్య మండలి (ఎన్ఇసి) ఒక ప్రాజెక్టును నిర్వహిస్తోంది. కెపాసిటీ బిల్డింగ్ కింద శిక్షకుల (ట్రైనర్స్) ట్రైనింగ్ కార్యక్రమం (టి ఒ టి) నిర్వహించి మొత్తం ఈశాన్య రాష్ట్రాలకు 32 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టు కింద 19 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి471 సంరక్షణ (కేర్ గివర్స్) సిబ్బందిని సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టుకు కేటాయించిన మొత్తం నిధులు రూ.4.80 కోట్లు కాగా, ఇప్పటి వరకు ఐఐఇ కి రూ.3.80 కోట్లు అందాయి.

భవిష్యత్తులో గ్రామీణ, గిరిజన ఆర్థిక వ్యవస్థను మార్చడానికి భారత ప్రధాన మంత్రి 2018 ఏప్రిల్ 14 న ప్రారంభించిన ప్రధాన మంత్రి వందన్ యోజన (పిఎంవిడివై) పథకం కింద ఐఐఇ గత ఐదేళ్లలో అస్సాంలో వివిధ సామర్థ్య అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించింది. ఈ పథకాన్ని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ (ఐఐఇ) 2019 లో అస్సాంలో అమలు చేసింది, రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ (మైదానాలు) దీనికి నోడల్ ఏజెన్సీగా ఉంది. ట్రైబల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ట్రైఫెడ్) ఈ పథకానికి స్పాన్సర్ ఏజెన్సీగా ఉంది. పి ఎం వి డీ వై కింద అస్సాంలోని 33 జిల్లాల్లో మూడు దశల్లో 302 వాన్ ధన్ వికాస్ సెంటర్స్ క్లస్టర్ల (వీడీవీకేసీ) ను ట్రైఫెడ్ మంజూరు చేసింది.

ఈ పథకం ద్వారా, అస్సాంలోని గిరిజన సమాజాలకు స్థానికంగా లభించే మైనర్ ఫారెస్ట్ ప్రొడక్ట్స్ (ఎంఎఫ్.పి) నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, తరువాత వాటిని విక్రయించడంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు స్థిరమైన జీవనోపాధిని కలిగి ఉండటానికి మద్దతు ఇస్తాయి, ఒక్కో క్లస్టర్ లో నమోదైన గిరిజన మహిళా లబ్ధిదారులతో సుమారు 300 స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి) ఉంటాయి. ఈ పథకం కింద కేటాయించిన, వినియోగించిన నిధుల వివరాలు అనుబంధం-2 లో ఉన్నాయి.

ప్రధాన మంత్రి వందన్ యోజన (పిఎంవిడివై) పథకం కింద, తేజ్ పూర్ లోక్సభ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే సోనిత్ పూర్ జిల్లాలో మొత్తం ఆరు వాన్ ధన్ వికాస్ కేంద్రాల క్లస్టర్లు (విడివికెసిలు) మంజూరు అయ్యాయి. విడివికెసిల పేర్లు ఇలా ఉన్నాయి.అవగాహన కార్యక్రమాలు: ఇవి ప్రధానంగా ప్రాజెక్టు గురించి లబ్ధిదారులలో అవగాహన పెంచడంపై దృష్టి పెడతాయి, తద్వారా లబ్ధిదారులు ఖచ్చితమైన ఉద్దేశ్యంతో పాల్గొనవచ్చు. పథకం కింద వాగ్దానం చేసిన విధంగా ఆశించిన ప్రయోజనాలను సాధించాలనే లక్ష్యంతో ఉంటారు. మొత్తం ఆరు విడివికెసి లలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి.

శిక్షణా కార్యక్రమాలు: 43 స్కిల్ డెవలప్ మెంట్/ వాల్యూ అడిషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ల ద్వారా మొత్తం 1208 మంది లబ్దిదారులకు శిక్షణ ఇచ్చారు. వెదురు వినియోగం, క్యాండిల్ తయారీ, వాటర్ హైసింత్ ఉత్పత్తుల తయారీ, అగర్బత్తీ తయారీ, తేనెటీగల పెంపకం, నర్సరీ, వెదురు ఆభరణాల తయారీ, జనపనార ఉత్పత్తుల తయారీ, బ్యాగ్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, స్వీట్ తయారీ, సబ్బు తయారీ, వర్మీ కంపోస్ట్ తయారీ వంటి వివిధ ట్రేడ్ ల కింద శిక్షణలు నిర్వహించారు.

బ్యాంకు ఖాతాలు: మొత్తం ఆరు విడివికెసిలకు బ్యాంకు ఖాతాలు తెరిచారు.సహకార సంఘాల ఏర్పాటు: సహకార సంఘాల ఏర్పాటు కోసం మూడు విడివికెసిలకు దరఖాస్తు చేసుకోగా, ఇప్పటికే మూడు ఏర్పాటయ్యాయి.

ఐఐఇ వివిధ పథకాలు/ప్రాజెక్టుల కింద వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించింది. గడచిన మూడేళ్లలో మొత్తం 35,651 మంది సొంతంగా వెంచర్లు ప్రారంభించారు. వీరిలో ఎక్కువ మంది వ్యవసాయం, హస్తకళలు, చేనేత, ఆభరణాలు, బేకరీ, బ్యూటీ అండ్ వెల్ నెస్ వంటి వివిధ రంగాల్లో కుటుంబ స్థాయిలో ప్రారంభించారు. 35,651 మందిలో 31,729 మంది మహిళలు పాల్గొన్నారు.

# పొరుగు దేశాల నుండి సరిహద్దు చొరబాట్ల నివారణకు తనిఖీలు

న్యూఢిల్లీ, జులై 25:సరిహద్దు చొరబాట్లను అరికట్టేందుకు ప్రభుత్వం బహుముఖ విధానాన్ని అవలంభిస్తోంది. ఇందులో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి బోర్డర్ గార్డింగ్ బలగాలను వ్యూహాత్మకంగా మోహరించడం, సరిహద్దు ఫెన్సింగ్ ఏర్పాటు ఉ ఫ్లడ్ లైటింగ్, పెట్రోలింగ్ ద్వారా సరిహద్దులపై ప్రభావవంతమైన ఆధిపత్యం, నకాస్ వేయడం, సరిహద్దుల వెంబడి పర్యవేక్షణ, పోస్టులను నిర్వహించడం, బోర్డర్ అవుట్ పోస్టుల (బీఓపీలు) దుర్బలత్వ మ్యాపింగ్, వంటివి ఉన్నాయి. హ్యాండ్ హెల్డ్ థర్మల్ ఇమేజర్ (హెచ్.హెచ్.టి.ఐ), నైట్ విజన్ డివైస్ (ఎన్.వి.డి), ట్విన్ టెలిస్కోప్, యు.ఎ.వి.లు, లాంగ్ రేంజ్ రికనైసెన్స్ అండ్ అబ్జర్వేషన్ సిస్టమ్ (లోరోస్), బ్యాటిల్ ఫీల్డ్ సర్వైలెన్స్ రాడార్ (బీఎఫ్ఎస్ఆర్), ఇంటిగ్రేటెడ్ సీసీటీవీ/ క్విప్డ్ సర్వైలెన్స్ వంటి ప్రత్యేక నిఘా పరికరాలు మరియు వాహనాల విస్తరణ వంటివి కూడా ఉన్నాయి. దీనికి తోడు కమాండ్ మరియు కంట్రోల్ సిస్టమ్తో ఐఆర్ సెన్సార్లు మరియు ఇన్ఫ్రారెడ్ అలారం, కనికరంలేని చొరబాటు నిరోధక కార్యకలాపాలు, ఇంటెలిజెన్స్ నెట్వర్క్ను బలోపేతం చేయడం, హాని కలిగించే ప్రాంతాలలో యాంటీ టన్నెలింగ్ విన్యాసం మరియు వాటర్ క్రాఫ్టులు/బోట్లు, తేలియాడే బీఓపీ లు మరియు నదీతీర అంతరాలు వంటి ఆచరణ సాధ్యం కాని సరిహద్దు ప్రాంతాలలో సాంకేతిక పరిష్కారాలు మొదలైనవి వినియోగించడం జరుగుతోంది. చట్టవిరుద్ధమైన సరిహద్దు కార్యకలాపాలను తనిఖీ చేయడానికి, భద్రతా సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత సరిహద్దులలో ఉన్న అవసరాలు, పరిస్థితులకు అనుగుణంగా భారతదేశ సరిహద్దుల వెంబడి కంచె నిర్మాణం చేపట్టబడింది. ఈ సమాచారాన్ని కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ రోజు లోక్సభకు ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

# జలదిగ్బంధంలో వేల్పూర్.. పరిస్థితిని పరిశీలిస్తున్న మంత్రి వేముల



నిజామాబాద్, జులై 25:నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ సబ్ డివిజన్ లో రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షంతో వేల్పూర్, ఆర్మూర్ లో రోడ్లు కూడా కోతకు గురయ్యాయి. ఈసందర్భంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంగళవారం వేల్పూర్ మండలంలో పర్యటించి వర్షాభావ పరిస్థితులను పరిశీలించారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఎటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనా ప్రభుత్వం ధీటుగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత తనదేనని మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు.

వర్షానికి జరిగిన నష్టాన్ని వెంటనే ప్రభుత్వానికి అంచనాలు పంపించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపడతామని తెలిపారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉండడంతో ఎదురయ్యే పరిస్థితులకు అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని నిజామాబాద్ కలెక్టర్ కు ఆదేశించారు. కొంతమంది పేదల ఇళ్ళు కూలిపోయాయని, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ళకు ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, ఏ ఇబ్బందులు ఎదురైనా హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేస్తే అధికార యంత్రాంగం 24 గంటలూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని మంత్రి ప్రశాంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# ఈనెల 29న జాతీయ విద్యావిధానం 3వ వార్షికోత్సవం సందర్భంగా అఖిల భారతీయ శిక్షా సమాగంను ప్రారంభించనున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జులై 25:21వ శతాబ్దపు అవసరాలకు తగినట్లు విస్తృత ఆధారిత, సరళమైన, మల్టీ డిసిప్లినరీ విద్య ద్వారా భారతదేశాన్ని గ్లోబల్ నాలెడ్జ్ సూపర్ పవర్ గా మార్చాలనే లక్ష్యంతో 2020 సంవత్సరంలో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) తీసుకు రావడం జరిగింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 జూలై 29న న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ లోని ఐటిపిఓలో జాతీయ విద్యా విధానం 2020, మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారతీయ శిక్షా సమాగాన్ని ప్రారంభిస్తారు. విద్యా మంత్రిత్వ శాఖ, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ వారంలో ఎన్ఈపీ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుంటున్న తరుణంలో ఉన్నత విద్యా సంస్థల అధిపతులు, నైపుణ్యాభివృద్ధి సంస్థల అధికారులు, ఎన్ఈపీ అమలు ప్రయాణంలో సాధించిన విజయాలు, ముఖ్యాంశాలను మీడియాతో పంచుకున్నారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ, ఫ్రాక్టల్ అకడమిక్స్ అంటే 0.5 నుంచి 3 వరకు క్రెడిట్స్ ఉన్న కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న విషయాల్లో లోతైన అవగాహనను కలిగి ఉంటారని ఆయన అన్నారు. అన్ని యుజి ప్రోగ్రామ్ లలో పాఠ్యప్రణాళిక 10% లిబరల్ ఆర్ట్స్ను కలిగి ఉంటుంది. విద్యార్థులు సంస్థ వెలుపల నుండి కూడా క్రెడిట్లను పొందవచ్చు. ఆత్మనిర్భర్ భారత్ కు దారితీసే ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ను ప్రోత్సహించేందుకు ఐఐటీ-హెచ్ బిల్డ్ (బోల్డ్ అండ్ యూనిక్ ఐడియాస్ లీడింగ్ డెవలప్ మెంట్) ప్రాజెక్టుల ద్వారా విద్యార్థుల ఆవిష్కరణలకు మద్దతు ఇస్తోందని, అలాంటి ఆవిష్కరణలను కొనసాగించడానికి విద్యార్థులకు 6 క్రెడిట్ లతో సెమిస్టర్ విరామం ఇస్తోందని ప్రొఫెసర్ మూర్తి తెలిపారు. పరిశ్రమల కోసం టెక్నాలజీ రీసెర్చ్ పార్క్ (టీఆర్పీ), స్టార్టప్ల కోసం టెక్నాలజీ ఇంక్యుబేషన్ పార్క్ (టీఐపీ) పరిశ్రమల మద్దతుతో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఐఐటీ హైదరాబాద్లో 1,50,000 చదరపు అడుగుల స్థలంతో ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ తెలిపారు.

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఎన్ఈపీ అమలు గురించి ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్ రావు మాట్లాడుతూ అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ పథకం ప్రారంభమైందన్నారు. అన్ని ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ ప్రోగ్రామ్ లకు మల్టిపుల్ ఎంట్రీ అండ్ ఎగ్జిట్ ఫెసిలిటీని అమలు చేస్తున్నామని, మొత్తం 19 ప్రోగ్రామ్ లు ఉన్నాయని తెలిపారు. ఒకేసారి రెండు అకడమిక్ కోర్సులను అభ్యసించడానికి నిబంధనలు అవలంబించామని, సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ వర్చువల్ లెర్నింగ్ ద్వారా 14 డిప్లొమా కోర్సులను అందిస్తున్నట్లు ప్రొఫెసర్ రావు తెలిపారు. ఎన్ఈపీ లో వివరించిన మల్టీ డిసిప్లినరీ విధానానికి అనుగుణంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం జెండర్ స్టడీస్ ఇంట్రడక్షన్, విలువ ఆధారిత విద్య, ఎన్జీవోలు, నేషన్ బిల్డింగ్ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని పంచుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రాంతీయ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ శ్రీ విద్యానాథ్ మాట్లాడుతూ, వృత్తి విద్యను సాధారణ విద్యలో ఏకీకరణకు ఎన్ఈపీ ప్రాధాన్యమిస్తున్నందున విద్యార్థులకు అకడమిక్, ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎంకెవివై 2022-23) కింద పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ప్రఖ్యాత సంస్థలు మొదలైనవి ఉన్నాయని శ్రీ విద్యానంద్ తెలియజేశారు. పిఎంకెవివై కింద నాణ్యమైన శిక్షణను అందించడానికి వారి ప్రస్తుత మౌలిక సదుపాయాలు మరియు డొమైన్ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ 'స్కిల్ హబ్స్'గా ఆన్ బోర్డ్ చేయబడుతున్నాయి. ప్రస్తుతం 1000 స్కిల్ హబ్ లు ఉన్నాయని, వాటిలో లక్ష మంది అభ్యర్థులు చేరారని తెలిపారు. ఐఐటీలు, ఐఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు వంటి దేశంలో పేరుగాంచిన సంస్థలతో సహా సుమారు 2000 పైచిలుకు సంస్థలకు లక్ష్యాలను కేటాయించడం జరిగింది. ఐఎస్ఎం ధన్బాద్, ఐఐటీ గౌహతి ఇప్పటికే అసిస్టెంట్ మైన్ సర్వేయర్, గ్రీన్ హౌస్ ఆపరేటర్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్, సోషల్ మీడియా అసోసియేట్ జాబ్ రోల్స్లో శిక్షణ ప్రారంభించాయి.

యువత భవిష్యత్తులో ఎలాంటి బాధ్యతలనైనా నిర్వర్తించేలా వారిని సన్నద్ధం చేసేందుకు ఎన్ఈపీ 2020 మార్గం సుగమం చేస్తుంది. రానున్న కాలంలో వచ్చే పలు నూతన ఉద్యోగాలకు వారిని సిద్ధం చేయడంలో ఇది దోహదపడుతుంది. విమర్శనాత్మక ఆలోచన, సమస్యా పరిష్కారం వంటివి వ్యక్తుల పునాదులను, ఉన్నత అభిజ్ఞా సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. అందువల్ల విద్యావేత్తలు, విధాన నిపుణులు, పారిశ్రామిక నిపుణుల నాయకత్వం మేధోమథనం, అమలు వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది. దీనికనుగుణంగా, న్యూఢిల్లీలో ఈ నెల 29 నుంచి రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో పదహారు సెషన్లు ఉండనున్నాయి.

# జి20 సాంస్కృతిక వర్కింగ్ గ్రూపు సమావేశాల సందర్భంగా ఆయా ప్రాంతాలకు నిర్దిష్టమైన కార్యక్రమాలు

న్యూఢిల్లీ, జులై 25:భారత్ జి 20 అధ్యక్షత కింద జరిగిన సాంస్కృతిక వర్కింగ్ (గ్రూపు (సిడబ్ల్యుజి) సమావేశాలకు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది. సిడబ్ల్యుజి ఖజురా (ఎంపి) భువనేశ్వర్ (ఒడిషా) హంపి (కర్నాటక), వారణాసి (ఉత్తర్ప్రదేశ్) లో సహా నాలుగు సమావేశాలను నిర్వహిస్తోంది. ప్రతి సమావేశంలోనూ, ఆ ప్రాంతానికి నిర్దిష్టమైన సాంస్కృతిక కార్యక్రమం/ ఘట్టాన్ని సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులకు ఆయా రాష్ట్రాలకు చెందిన ఒడిఒపి (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ - ఒక జిల్లా ఒక ఉత్పత్తి) కానుకలను అందించనున్నారు.

జి20 సభ్య దేశాలకు చెందిన, అతిథి దేశాలకు, అంతర్జాతీయ సంస్థలకు చెందిన ప్రతినిధులను ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు ఆహ్వానించారు.

జి20 సాంస్కృతిక శాఖ మంత్రుల సమావేశం సహా సాంస్కృతిక వర్కింగ్ గ్రూపు సమావేశాలకు సంబంధించిన ఖర్చు ఇందుకోసం కేటాయించిన మొత్తం బడ్జెట్కు అనుగుణంగా ఉంది.

ఈ సమాధానాన్ని సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి సోమవారం లోక్సభలో ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.

# ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నియమితులయ్యే ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణ

న్యూఢిల్లీ, జులై 25:ప్రభుత్వ ఉద్యోగాలను ప్రభుత్వ నియామక నిబంధనలను అనుసరించి భర్తీ చేస్తారు. అయితే ఆయా అవసరాల రీత్యా పాలనా పరంగా ఏర్పడే పని పరిస్థితులలో,విధిలేని పరిస్థితులలో కొన్నిసార్లు కాంట్రాక్ట్ ద్వారా ఔట్సోర్సింగ్ సేవలు పొందడం కొన్నిసార్లు జరుగుతూ ఉంటుంది. ఇలాంటి నాన్ కన్సల్టింగ్ ఔట్ సోర్సు సేవలను పొందడానికి సవివరమైన ప్రక్రియను రూపొందించడం జరిగింది. ఇందులో ఈ ప్రొక్యూర్మెంట్, జనరల్ ఫైనాన్షియల్ నిబంధనలు ,2017 (జిఎఫ్ఆర్ 2917),కన్సల్టెన్సీ, ఇతర సేవలు 2017 కు సంబంధించిన ప్రొక్యూర్మెంట్ మాన్యువల్ ఉన్నాయి. ప్రభుత్వానికి సేవలు అందించే ఔట్ సోర్సు ఉద్యోగుల విషయంలో కాంట్రాక్టుకు సంబంధించిన నిబంధనలు, చట్టబద్ధంగా అమలు చేయవలసిన వాటిని అమలు చేయవలసి ఉంటుంది.

ఉదాహరణకు వారికి వర్తించే కాంట్రాక్టు లేబర్ (రెగ్యులేషన్, రద్దు) చట్టం 1970, కనీస వేతన చట్టం 1948, వేతనాల చెల్లింపు చట్టం 1936,బోనస్ చెల్లింపు చట్టం 1965, గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల ( ఉపాధి నియంత్రణ, సేవల నిబంధనల) చట్టం 1996, సమాన వేతన చట్టం 1976 , అంతర్ రాష్ట్ర వలస కార్మికుల (ఉపాధి యనియంత్రణ, సేవల నిబంధనల) చట్టం 1979, బాలలు, కౌమార కార్మికుల (పి అండ్ ఆర్) చట్టం1986, ప్రసూతి ప్రయోజనాల చట్టం ,1961 తదితరాలు ఇందులో ఉన్నాయి. కాంట్రాక్టు ద్వారా నియమితులైన ఉద్యోగుల ప్రయోజనాలను ఈ చట్టాల కింద పరిరక్షించడం జరుగుతుంది. ఈ చట్టాలను ప్రభుత్వం కేంద్ర రంగానికి సంబంధించి ఛీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్ ) సి ఎల్సి (సి)అమలు చేస్తారు. సిఎల్సి(సి0 ఇందుకు సంబంధించిన తనిఖీలు నిర్వహిస్తారు. ఆ రకంగా కాంట్రాక్టు కార్మికుల ఉపాధిని వారు నియంత్రిస్తారు. ఈ సమాచారాన్ని కేంద్ర కార్మిక , ఉపాధి శాఖ సహాయమంత్రి శ్రీ రామేశ్వర్ తెలి లోక్సభకు ఇచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.



ములుగు జిల్లా డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ రవీందర్ మంగళవారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర గిరిజన,స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డిఎస్పీ ఎన్ రవీందర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పడవ బోల్తాపడి.. మత్స్యకారుడు మృతి



శ్రీకాకుళం, జులై 25:సముద్రంలో వేటకు వెళ్లిన పడవ బోల్తా పడటంతో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం ఇసకలపాలెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం వేకువజామున 4 గంటలకు ఇసకలపాలేనికి చెందిన ఐదుగురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. ఈ క్రమంలో పడవ బోల్తా పడటంతో గంట జనార్దన (40) సముద్రంలో పడి మృతిచెందగా.. బైపల్లి తులసయ్య గల్లంతయ్యారు. మరో ముగ్గురు సురక్షితంగా ఒడ్డుకు చేరారు.

జనార్దనను కాపాడేందుకు తోటి మత్స్యకారులు విఫలయత్నం చేసినా ఫలితం లేకపోయింది. గల్లంతైన తులసయ్య కూడా సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. ఆయన మరో పడవను ఆశ్రయించి ఒడ్డుకు చేరినట్లు తెలుస్తోంది. గంట జనార్దన మృతితో ఆయన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. విషయం తెలుసుకున్న జడ్పీ ఛైర్ పర్సన్ పిరియా విజయసాయిరాజ్ సోంపేట ఎం పి పి డాక్టర్ ఎన్ దాసుతో పాటుగా పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు బారువ ఎస్ఐ చిరంజీవి తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తీరానికి చేరుకున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఎంజేఆర్ ఉచిత డ్రైవింగ్ లైసెన్స్కు విశేష స్పందన



మహబూబ్నగర్, జులై 25: నియోజకవర్గంలోని యువతీ యువకులకు, నియోజకవర్గ ప్రజల కోసం నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ జారీ కార్యక్రమానికి యువత నుంచి విశేష స్పందన వచ్చింది. నాగర్ కర్నూల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయాల్లో లైసెన్స్ దరఖాస్తు చేసుకొనుటకే నియోజకవర్గంలోని ప్రజలు, యువకులు బారులు తీరారు.

ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు నాలుగు నుండి 6000 వరకు ఖర్చవుతుందని, డబ్బులు లేక లైసెన్స్ వాయిదా వేసుకుంటూ వచ్చామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఈ విషయం గమనించి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ జారీ కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని తెలిపారు.

# ఉరుములు మెరుపులతో భారీ వర్షం- తీవ్ర నష్టం

వరంగల్, జులై 25: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు తీవ్రనష్టం ఏర్పడింది. సోమవారం సాయంత్రం మొదలైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉంది. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలకు ఆటంకంగా మారింది. వర్ధన్నపేట ఆకేరు వాగు వద్ద వరద ప్రవాహం పెరిగి గతంలో ఉన్న పాత బ్రిడ్జి నిర్మాణం కూలిపోయింది. అ బ్రిడ్జి పై నుండి వేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసమై త్రాగునీరు వృధాగా వరద నీటిలో కలిసిపోతుంది.

గ్రామాలు, తండాల సమీపంలో ఉన్న కుంటలు నీటి ప్రవాహం పెరిగి జలమయంగా మారాయి. ఐనవోలు మండలం పంతిని గ్రామ శివారులోని వరంగల్ - ఖమ్మం ప్రధాన రహదారిపై వరదనీరు రోడ్డుపైకి రావడంతో ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో రాకపోకల మధ్య అంతరాయం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వరద ప్రవాహంతో ఐనవోలు మండలం కొండపర్తి గ్రామ శివారులో ఆ గ్రామం నుండి వెంకటాపురం, నర్సింహులపేట వెళ్లే రహదారి దాదాపు 2 కిలోమీటర్ల వరకు ధ్వంసమైపోయింది. అక్కడక్కడ నివాసపు ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. అప్రమత్తమైన గ్రామపంచాయతీలు, పోలీసు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

# చేనేతలపై దాడులకు పాల్పడితే ఊరుకోబోం - పరిటాల శ్రీరామ్



అనంతపురం, జులై 25: చేనేతలపై ఎవరైనా దాడులకు పాల్పడితే ఊరుకునే పరిస్థితి లేదని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. గత నెలలో విజయవాడ ఆలయ సిల్క్స్ యజమాని ధర్మవరం పట్టు వ్యాపారస్తులైన గిర్రాజు శశి, కోటం ఆనంద్ లపై దాడి పట్ల పరిటాల శ్రీరామ్ తీవ్రంగా స్పందించారు. ఇన్ని రోజులు అమెరికా పర్యటనలో ఉన్న కారణంగా శ్రీరామ్ బాధితులను కలుసుకోలేదు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత సోమవారం బాధితుల వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పారు ధర్మవరంలో చేనేత కార్మికులు మృదుస్వభావులుగా ఉంటారని వారు ఎవరితోనూ గొడవలు పెట్టుకునే మనస్తత్వం కాదని శ్రీరామ్ అన్నారు. ఇటీవల కరోనా సమయంలో వ్యాపార పరంగా తీవ్రంగా నష్టాలు మోస్తున్నారని.. ఇలాంటి సమయంలో చీరలు తీసుకున్న వాటికి డబ్బు ఇవ్వకుండా వేధింపులు చేయడం సరైన చర్య కాదన్నారు. విజయవాడలో ఏకంగా దాడులు చేశారని ఇది చేనేత వ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో ధర్మవరంలో ఉన్న చేనేత కార్మికులంతా ఏకతాటిపైకి రావాలని ఆయన సూచించారు. ఇలా దాడులు చేసేవారు ఏ పార్టీ వారైనా ఉపేక్షించకూడదని వారందరికీ గుణపాఠం చెప్పాలా చేనేతలు కలిసి ఉండాలని సూచించారు.

ఇటీవల చేనేత వ్యాపారులకు చాలామంది బకాయిలు ఉన్నట్లు తెలుస్తోందని వారు భయంతో వారిని నిలదీయలేకపోతున్నారని ఇలాంటి వారికి కచ్చితంగా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతలపై ఈ తరహాలో దాడులు పట్ల తీవ్రంగా వ్యవహరించేలా ఒక కఠినమైన చట్టాన్ని తీసుకొస్తామని ఈ అంశం మీద చంద్రబాబు లోకేష్ తో మాట్లాడుతానని పరిటాల శ్రీరామ్ అన్నారు.

# ఎం.ఎస్.ఎం.ఈలలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర

న్యూఢిల్లీ, జులై 25:నేషనల్ శాంపిల్ సర్వే (ఎన్ఎస్ఎస్) 73వ రౌండ్ నివేదిక (జూలై 2015 నుండి జూన్ 2016 వరకు) ప్రకారం, మొత్తం ఇన్కార్పొరేటెడ్ వ్యవసాయేతర యాజమాన్య సంస్థలలో 19.5 శాతం మహిళల యాజమాన్యంలో ఉన్నాయి. వీరు 22 నుండి 27 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అక్టోబర్ 2022లో ప్రచురించబడిన నీతి ఆయోగ్ వెబ్సైట్లో "భారతదేశంలో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ మద్దతు డీకోడింగ్ చేయడం" నివేదిక ప్రకారం, భారతదేశంలో మహిళల ఆర్థిక సహకారం జీడీపీలో 17%గా ఉంది. మహిళా వ్యవస్థాపకత యొక్క ప్రపంచ ర్యాంకింగ్పై అధికారిక నివేదికలు లేవు. అయితే, ఒక ప్రైవేట్ అధ్యయనం "మాస్టర్ కార్డ్ ఇండెక్స్ ఆఫ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ -2021" మొత్తం 65 దేశాలలో భారతదేశం 57వ స్థానంలో ఉంది. ఇండెక్స్ మూడు భాగాలను రూపొందించడానికి 12 సూచికలను ఉపయోగించింది: మహిళల పురోగతి ఫలితాలు; నాలెడ్జ్ ఆస్తులు మరియు ఆర్థిక యాక్సెస్ మరియు ఇండెక్స్ను నిర్మించడానికి వ్యవస్థాపక మద్దతు పరిస్థితులు. జూన్ 2019లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్పై (ఎం.ఎస్.ఎం.ఈ.) నిపుణుల కమిటీ నివేదిక మేరకు మహిళల యాజమాన్యంలోని ఎం.ఎస్.ఎం.ఈ. సహా ఎం.ఎస్.ఎం.ఈ.లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటిగా క్రెడిట్ యాక్సెస్ని గుర్తించింది. మహిళల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎం.ఎస్.ఎం.ఈ.) వివిధ పథకాలను అమలు చేస్తుంది. సాంప్రదాయ చేతివృత్తుల వారు మరియు గ్రామీణ/పట్టణ నిరుద్యోగ యువతకు సహాయం చేయడం ద్వారా వ్యవసాయేతర రంగంలో సూక్ష్మ పరిశ్రమల స్థాపన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించే లక్ష్యంతో.. మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంను (పీఎంఈజీపీ) అమలు చేస్తుంది. షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగ/ఓబీసీ/మైనారిటీలు/మహిళలు, మాజీ సైనికులు, శారీరక దివ్యాంగులు, ఎన్ఈఆర్, కొండ మరియు సరిహద్దు ప్రాంతాల వారు మొదలైన ప్రత్యేక వర్గాలకు చెందిన లబ్ధిదారులకు దీని ద్వారా అధిక సబ్సిడీ ఇవ్వబడుతుంది.

క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ (సీజీటీఎంఎస్ఈ): దీనిని (ఎం.ఎస్.ఎం.ఈ.) మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం మరియు చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా క్రెడిట్ డెలివరీ వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఎంఎస్ఈ సెక్టార్కు క్రెడిట్ ప్రవాహాన్ని సులభతరం చేయడానికి ఏర్పాటు చేసింది. కొత్త తరం వ్యవస్థాపకులు, సూక్ష్మ మరియు చిన్న సంస్థలకు అర్హత కలిగిన సభ్యుల రుణ సంస్థ ఖిఎంఎల్ఐలురి విస్తరించిన కొలేటరల్ మరియు /లేదా మూడవ పక్షం గ్యారెంటీ ఉచిత క్రెడిట్ సౌకర్యాలకు హామీ కవర్ను అందిస్తోంది .సీజీటీఎంఎస్ఈ మహిళా వ్యాపార వేత్తలకు క్రెడిట్ యొక్క హామీ కవరేజీని 85%కి పెంచింది. మహిళా పారిశ్రామికవేత్తలకు అదనపు రాయితీగా, సీజీటీఎంఎస్ఈ వార్షిక హామీ రుసుమును 10% తగ్గించింది.

మహిళా యాజమాన్యంలోని ఎంఎస్ఎంఈలు, మైక్రో మరియు స్మాల్ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎంఎస్ఈ-సీడీపీ), టూల్ రూమ్లు ఉ టెక్నాలజీ సెంటర్లు, సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి కోసం నిధుల పథకం (ఎస్.ఎఫ్.యు.ఆర్.టి.ఐ) సహా ఎంటర్ప్రెన్యూర్షిప్ మరియు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఇ.ఎస్.డి.పి)) వంటి అనేక ఇతర పథకాలను కూడా అమలు చేస్తోంది. సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భాను ప్రతాప్ సింగ్ వర్మ రాజ్యసభకు ఇచ్చిన ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# బాల కార్మికుల రహిత భారతదేశం కోసం జాతీయ కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 25:బాల కార్మికుల సమస్యల యొక్క వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం 2016లో సవరించబడిన బాలకార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986ను రూపొందించింది. సవరించిన ఈ చట్టాన్ని ఇప్పుడు బాల మరియు కౌమార కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం, 1986 అని పిలుస్తారు. ఇది ప్రమాదకర వృత్తులు మరియు ప్రక్రియలలో 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల పనిని పూర్తిగా నిషేధిస్తుంది.

కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి (లేబర్ ఉ ఎంప్లాయ్మెంట్) అధ్యక్షతన ఒక అంతర్-మంత్రిత్వ కమిటీని ఏర్పాటు చేసింది. బాల కార్మికుల నిరోధానికి వ్యవసాయం మరియు రైతుల సంక్షేమం, వాణిజ్య శాఖ, గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రూరల్ ఎడ్యుకేషన్ శాఖ, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ, జౌళి మంత్రిత్వ శాఖ, పర్యాటక మంత్రిత్వ శాఖ మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖలు, రంగాలలోని ప్రయత్నాలను కమిటీ సమన్వయం చేస్తుంది.

అదనంగా, కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ వలస, బాలిక మరియు ఎస్సీ, ఎస్టీ పిల్లలతో సహా బాల కార్మికుల నిర్మూలన కోసం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవలసిన చర్యలను లెక్కించే మోడల్ స్టేట్ యాక్షన్ ప్లాన్ను రూపొందించింది.

పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం ద్వారా అమలు చేయబడిన విద్యా మంత్రిత్వ శాఖ యొక్క సమగ్ర శిక్షా పథకం కింద, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు (యుటీలు) వారి అవసరాలు మరియు ప్రాధాన్యత ఆధారంగా వార్షిక ప్రణాళికలు తయారు చేస్తారు. అంతేకాకుండా ఇది వారి సంబంధిత వార్షిక పని ప్రణాళిక మరియు బడ్జెట్ ప్రతిపాదనలలో ప్రతిబింబిస్తుంది. వార్షిక పని ప్రణాళిక మరియు బడ్జెట్ ప్రతిపాదనల మదింపు సమయంలో, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు ఏటా హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించాలని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను అభ్యర్థించారు. ఇందులో డ్రాప్ అవుట్ మరియు ఎన్రోల్ చేయని పిల్లలు కూడా ఉన్నారు.

ఈ పథకం కింద, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడానికి గృహ సర్వే నిర్వహించాలి. ఈ డిపార్ట్మెంట్ ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం గుర్తించిన బడి బయట ఉన్న పిల్లల డేటాను కంపైల్ చేయడానికి మరియు ప్రబంధ్ పోర్టల్లో ప్రత్యేక శిక్షణా కేంద్రాలతో (ఎస్టీసీ) వాటి మ్యాపింగ్ కోసం ఆన్లైన్ మాడ్యూల్ను అభివృద్ధి చేసింది. బడి బయట ఉన్న పిల్లల యొక్క మెయిన్ స్ట్రీమింగ్ పురోగతిని పర్యవేక్షించడం కోసం రాష్ట్రంలోని సంబంధిత బ్లాక్ రిసోర్స్ సెంటర్ ద్వారా అప్లోడ్ చేయబడిన, గుర్తించబడిన బడి బయట ఉన్న పిల్లల మరియు సీఎస్టీసీ యొక్క పిల్లల వారీగా సమాచారాన్ని సంబంధిత రాష్ట్రం/ కేంద్ర పాలిత ప్రాంతం ధృవీకరిస్తుంది.

ఈ సమాచారాన్ని కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ. లోక్సభలో రామేశ్వర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# జూలై 1, 2022 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు నిషేధించబడ్డాయి

న్యూఢిల్లీ, జులై 25:పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 12 ఆగస్టు 2021న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ సవరణ నియమాలు, 2021ని 12 జూలై 2021న నోటిఫై చేసింది, ఈ క్రింది గుర్తించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, దిగుమతులు, నిల్వలు, పంపిణీ, అమ్మకం మరియు వాడకాన్ని నిషేధించింది.

ప్లాస్టిక్ ప్యాకేజింగ్పై ఉత్పత్తిదారు అదనపు బాధ్యతలను మార్గదర్శకాలు జారీచేయబడింది. గుట్కా, పొగాకు మరియు పాన్ మసాలా నిల్వ చేయడానికి, ప్యాకింగ్ చేయడానికి లేదా విక్రయించడానికి ప్లాస్టిక్ మెటీరియల్ని ఉపయోగించే సాచెట్లు మరియు స్వీట్ బాక్స్లు, ఇన్విటేషన్ కార్డ్లు మరియు సిగరెట్ ప్యాకెట్ల చుట్టూ ఫిల్మ్లు చుట్టడం లేదా ప్యాకింగ్ చేయడం వంటివి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం నిషేధించబడ్డాయి.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆహార పదార్థాల తయారీ, నిల్వ, పంపిణీ, అమ్మకం మరియు దిగుమతిని నియంత్రించడానికి, మానవ వినియోగానికి సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన ఆహారం లభ్యతను నిర్ధారించడానికి మరియు దానితో అనుసంధానించబడిన లేదా దానికి సంబంధించిన విషయాల కోసం సైన్స్ ఆధారిత ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఈఖూంఎ) ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ప్యాకేజింగ్) రెగ్యులేషన్స్, 2018ని నోటిఫై చేసింది. ఇది ప్లాస్టిక్లతో సహా వివిధ ఆహార ప్యాకేజింగ్ వస్తువులకు సాధారణ మరియు నిర్దిష్ట అవసరాలను నిర్దేశిస్తుంది. కాగితం, గాజు, లోహాలు మరియు ప్లాస్టిక్ పదార్థాలు, ఆహార పదార్థాలను ప్యాకేజింగ్ చేయడానికి ఉపయోగించినట్లయితే, ఉత్తమ తయారీ పద్ధతులు మరియు వివిధ జాతీయ/అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేయాలని కూడా ఈ నిబంధనలు పేర్కొంటున్నాయి.

ఇంకా ప్లాస్టిక్ ఆధారిత ప్యాకేజింగ్ వస్తువులు సూచించిన స్థూల మైగ్రేషన్ పరిమితులు మరియు నిర్దిష్ట మైగ్రేషన్ పరిమితులను దాటడం అవసరం.

ఆహార మరియు పానీయాల పరిశ్రమ వారి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ క్రింది నియంత్రణ చర్యలు తీసుకుంది:- వెదురును ఆహార సంపర్క పదార్థంగా ఉపయోగించడం కోసం మార్గదర్శకాలను జారీ చేసింది; కొన్ని షరతులకు లోబడి హోటల్ ప్రాంగణంలో సొంత ఉపయోగం కోసం పేపర్-సీల్డ్ పునర్వినియోగ గాజు సీసాలలో తాగునీటిని అందించడానికి అనుమతించబడింది; కృత్రిమంగా తియ్యటి పానీయాల ప్యాకేజింగ్ కోసం తిరిగి వచ్చే సీసాల వాడకంపై పరిమితిని తొలగించారు; త్రాగునీటి ప్యాకేజింగ్ సమయంలో పెట్ సీసాలలో ద్రవ నైట్రోజన్ డోసింగ్ వాడకాన్ని అనుమతించారు. ప్రస్తుతం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్లు కాకుండా తాగునీటిని ప్యాకేజింగ్ చేయడానికి ఇతర ఫుడ్ గ్రేడ్ ప్యాకేజింగ్ మెటీరియల్లను ఉపయోగించడానికి అనుమతించబడింది; (లతి) ఈట్ రైట్ ఇండియా చొరవలో భాగంగా నేలలో కలిసి పోయే ప్యాకేజింగ్ను ప్రోత్సహించింది. ఫుడ్ బిజినెస్ ప్లాస్టిక్ల వాడకాన్ని తగ్గించేందుకు ప్రోత్సహించింది.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆహార సంపర్క సందర్భాలలో ప్లాస్టిక్ ప్యాకేజింగ్పై ఈ పీ ఆర్ మార్గదర్శకాలు ఘన ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను సూచించిన నిబంధనలకు లోబడి తిరిగి ఉపయోగించడాన్ని తప్పనిసరి చేస్తాయి. ఈ పీ ఆర్ మార్గదర్శకాలు సుస్థిరమైన ప్లాస్టిక్ ప్యాకేజింగ్ను ప్రోత్సహిస్తాయి. తద్వారా ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుంది.

అంతేకాకుండా, నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్లకు ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేయడానికి పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ స్టార్టప్లు మరియు కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల విద్యార్థుల కోసం "ఇండియా ప్లాస్టిక్ ఛాలెంజ్ - హ్యాకథాన్ 2021" నిర్వహించింది. ప్రత్యామ్నాయ ప్యాకేజింగ్ మెటీరియల్ని అభివృద్ధి చేసిన రెండు స్టార్టప్లకు అవార్డు లభించింది. ఒక స్టార్టప్ వరి గడ్డి వ్యర్థాల నుండి థర్మాకోల్కు పూర్తిగా బయోడిగ్రేడబుల్ ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేసింది. ఇతర స్టార్టప్ సముద్రపు నాచుని ఉపయోగించి ప్యాకేజింగ్ మెటీరియల్ని అభివృద్ధి చేసింది.

కేంద్ర ప్రభుత్వం వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు ప్రభుత్వ సంస్థల ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పాలుపంచుకుంది. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 5 ఏప్రిల్ 2022న ప్రకృతి మస్కట్ను ప్రారంభించింది. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ల తొలగింపుపై ప్రకృతి మూడు వీడియోలు రూపొందించారు. ఈ వీడియోలు 19 భాషల్లోకి అనువదించారు. రాష్ట్రాలు మరియు యూ టీ ల భాగస్వామ్యం తోదీనిపై విస్తృత ప్రచారం, లబ్దిదారుల ఉపయోగం కోసం అన్ని అంశాలతో సమాచార సామగ్రి , వీడియోలతో కూడిన వెబ్పేజీ రూపొందించారు. నిషేధించబడిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు పర్యావరణ ప్రత్యామ్నాయాలపై నేషనల్ ఎక్స్పో మరియు స్టార్టప్ల కాన్ఫరెన్స్ - 2022 ను తమిళనాడు ప్రభుత్వంతో కలిసి 26-27 సెప్టెంబర్ 2022న చెన్నైలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 150 మందికి పైగా పర్యావరణ ప్రత్యామ్నాయాల తయారీదారులు ఎక్స్పోలో పాల్గొన్నారు. కొబ్బరి, బగాస్, బియ్యం మరియు గోధుమ ఊక, మొక్క మరియు వ్యవసాయ అవశేషాలు, అరటి మరియు అరేకా ఆకులు, జనపనార మరియు వస్త్రం వంటి వలు పర్యావరణ ప్రత్యామ్నాయాలు తయారు చేయబడ్డాయి.

ఈ సమాచారాన్ని కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి శ్రీ అశ్విని కుమార్ చౌబే లోక్సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

# ములుగు జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ గెస్ట్ హౌస్లో సమావేశం ఏర్పాటు



ములుగు , జులై 25:(నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ గెస్ట్ హౌస్ లో సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కవిత అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది విశాల దృక్పథంతో మాజీల సమస్యల పైన కుటుంబ సమస్యల పైన చర్చించడం జరిగినది ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి సాయం చేయలేదని వారు తీర్మానించారు అనంతరం ములుగు జిల్లా స్టీరింగ్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఇది ఈ కమిటీ ఆర్గనైజింగ్ తాత్కాలిక కమిటీ మాత్రమే వేసుకోవడం జరిగినది స్టీరింగ్ కమిటీ నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ బడే లలిత రాధా ఝాన్సీ కావేరి శేషగిరిరావు జంగిలి రఘు గుండెబోయిన శ్రీహరి ఇనుముల సుధాకర్ యాకూబ్ బాబన్న మిన్ మల్లన్న కామినేని చిన్ని తదితరులను స్టీరింగ్ కమిటీ నాయకులు ఏర్పడడం జరిగింది సోషల్ మీడియా ఇన్చార్జిలుగా స్వరూప కావేరి సంతోష్ లను సోషల్ మీడియా ఇన్చార్జిలుగా నియమించడం జరిగినది అనంతరం కలెక్టర్ కార్యాలయం కి వెళ్లి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి గారికి మాజీల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగినది అనంతరం స్టీరింగ్ కమిటీ నాయకులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ మాజీ లకు ప్రభుత్వానికి లొంగిపోయిన వారికి ఐదు ఎకరాల భూమి ములుగు జిల్లా కేంద్రంలో ఐదు గుంటల భూమి డబుల్ బెడ్ రూమ్ నెలకు పదివేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేసినారు

మాజీలు ఇంతమంది కుటుంబాలు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ప్రభుత్వా నికి లొంగిపోయిన వారు కూడా దుర్భర జీవితాలు గడుపుతున్నారని వారికి న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు

ఎంతోమంది అరెస్ట్ అయి చిత్రహింసలకు గురై కేసుల పాలు జైలు జీవితం గడిపి ఇంకా ఇప్పటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారికి ఎవరు న్యాయం చేయడం చేయడం లేదు కనీసం పిల్లల చదువు కూడా చెప్పించుకునే పరిస్థితి లేదు కనీసం ఉండడానికి ఇల్లు లేదు ఉపాధి అవకాశాలు లేవు ఏమి పని చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు

వీరంతా గతంలో నిస్వార్థంగా ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి నిత్యం ప్రజల కోసం పనిచేసిన వారు రైతు కూలీ రెట్ల కోసం తునికాకు రేట్ల కోసం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా భూమికోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించినారు పోరాటాలు నిర్వహించారు అటువంటి వారికి ఎందుకు సహాయం చేయడం లేదు భూ కబ్జాదాలకు భూమాఫియా వారికి రియల్ ఎస్టేట్ వ్యాపరవెత్తులకు రౌడీలకు మాత్రం న్యాయం జరుగుతున్నది కానీ మాజీలకు ఎందుకు న్యాయం చేయడం లేదు వారు ప్రజల కోసం పని చేసినారు వివిధ రాజకీయ పార్టీలు కూడా మాజీలను అవసరాలకు వాడుకున్నారు మాజీ ల వల్లనే రాజకీయ నాయకులు గెలుస్తున్నారు కానీ మాజీలకు న్యాయం చేయడం లేదు

అందుకే మేము చెబుతున్నాం ఇక మేము ఐక్యంగా ఉంటాం అవసరమనుకుంటే మేము ఐక్యంగా ఉండి వచ్చే ఎన్నికల్లో మా మా అభ్యర్థిని నిలబెట్టుకుంటాం ఎందుకంటే మా మాజీలు ప్రతి గ్రామంలో ఉన్నారు వారంతా నష్టపోయి ఉన్నారు ఇక మేము పార్టీలు జెండాలు మేయలేం మేము బానిసలుగా బ్రతకలేవు మాకు న్యాయం జరగకుంటే ప్రభుత్వాలు వివిధ రాజకీయ పార్టీలు మా విషయంపై మా బ్రతుకులపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిచో మేమే అభ్యర్థి నిలబెట్టుకుంటాం ఎందుకంటే మాకు ప్రతి గ్రామంలో మా కార్యకర్తలు ఉంటారు ఇప్పటికైనా మా కుటుంబాలకు న్యాయం చేయాలని ముంజల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.

# అసంఘటిత కార్మికులకు బీమా యోజన

న్యూఢిల్లీ, జులై 25: ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజజేబీవై) మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎంఎస్బీవై)తో కలిసి ఆమ్ ఆద్మీ బీమా యోజన 01-?06-?2017 నుండి అమలులోకి వచ్చింది. 2022-?23 ఆర్థిక సంవత్సరంలో బీమా యోజన కోసం రూ.10 లక్షలు టోకెన్ కేటాయింపు కాగా చివరి బడ్జెట్లో ఎటువంటి నిధుల కేటాయింపు లేదు.

23.09.2018న ఆయుష్మాన్ భారత్ -ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎంజేఏవై) ప్రారంభించడంతో, రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్బీవై) నుంచి 22 లక్షల మంది లబ్ధిదారుల కుటుంబాలు బీమాను ఉపసంహరించుకున్నాయి. వాటిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కింద ఉన్న 11 మంది ఇతర వర్గాలకు చెందినవి కూడా ఉన్నాయి. వారందరికీ ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ -ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కవర్ అవుతోంది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి (30.06.2023) వరకు బంధిత కార్మికుల పునరావాసం కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్కు సంబంధించి బడ్జెట్ అంచనా రూ.10 కోట్లు కాగా.. నిధులు రూ. 10.60 లక్షలు. ప్లాంటేషన్ కార్మికులకు (అసోంకు మాత్రవే) సంబంధించి వినియోగించబడిన బడ్జెట్ అంచనా ఉ నిధులు రూ. 60 కోట్లు మరియు రూ. వరుసగా 15 కోట్లు.

పీఎంఎస్వైఎం యోజన అనే అసంఘటిత కార్మికులకు పెన్షన్ పథకం నమోదుపై ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

సెక్రటరీ మరియు జాయింట్ సెక్రటరీ ఉ డీజీఎల్డబ్ల్యూ స్థాయిలో రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలతో కాలానుగుణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం.

పీఎంఎస్ వైఎం స్కీమ్ కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ను ప్రోత్సహించడానికి స్టేట్ కామన్ సర్వీసెస్ సెంటర్ (సీఎస్సీ) హెడ్లతో రెగ్యులర్ మీటింగ్ కూడా జరుగుతుంది.

కొత్త ఫీచర్ల ప్రారంభం: స్వచ్ఛంద నిష్క్రమణ, అసంకల్పిత నిష్క్రమణ, పునరుద్ధరణ మాడ్యూల్, క్లెయిమ్ స్థితి మరియు ఖాతా ప్రకటన

నిద్రాణమైన ఖాతాల పునరుద్ధరణ 1 సంవత్సరం నుండి 3 సంవత్సరాలకు పొడిగింపు

పీఎంఎస్వైఎం మరియు ఇ-శ్రామ్ యొక్క రెండు- మార్గం ఏకీకరణఅవగాహన కల్పించడానికి ఎస్ఎంఎస్ ప్రచారం: ఇ?శ్రమ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించడానికి 18-?40 సంవత్సరాల వయస్సులో ఉన్న ఇ?శ్రమ్ కింద నమోదు చేసుకున్న అర్హతగల చందాదారులకు 7 కోట్ల ఎస్ఎంఎస్ పంపబడింది.

విస్తృతమైన సోషల్ మీడియా ప్రచారం ప్రారంభం

2022 మార్చి 7 నుండి 13 మార్చి వరకు పింఛను వారోత్సవాలు

పీఎంఎస్వైఎం పథకం కింద నమోదుకు సంబంధించి రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు లేఖ

పీఎంఎస్వైఎం పెన్షన్ స్కీమ్ కింద తమ సిబ్బందికి ప్రీమియం చెల్లించేలా యజమానిని ప్రోత్సహించడానికి మరియు ఎన్రోల్మెంట్ను పెంచడానికి గౌరవనీయమైన ఎల్ఈఎం ద్వారా డొనేట్- ఎ -పెన్షన్ మాడ్యూల్ను ప్రారంభించడం.

పెన్షన్ స్కీమ్ ఔట్ రీచ్ను పెంచడానికి డీఎఫ్ఎస్, పీఎఫ్ఆర్డీఏ, ఎన్ఐపీఎఫ్పీలతో సమావేశం

ఈ సమాచారాన్ని కేంద్ర కార్మిక మరియు ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీ. లోక్సభలో రామేశ్వర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# వరంగల్ జిల్లాలో భారీ వర్షం.. ముంపు ప్రాంతాలను పరిశీలించిన మేయర్ సుధారాణి



వరంగల్, జులై 25:రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లాలో 1868 ఎంఎం వర్షం కురిసింది. భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వరద నీరు చేరింది. వరద ఉధృతికి పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. వరంగల్-ఖమ్మం రహదారిపై పంథిని సమీపంలో ప్రధాన రహదారిపై వరద ప్రవాహం కొనసాగుతుండటంతో భారీ వాహనాలు మినహా రాకపోకలు బంద్ అయ్యాయి.ఈ నేపథ్యంలో.. వరంగల్లోని లోతట్టు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా తదితరులు మంగళవారం రిశీలించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా అజిత్ పవార్?

ముంబై జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహారాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. పార్టీలపై నేతల తిరుగుబాటుతో ఇప్పటికే మహా రాజకీయాలు సంచలనంగా మారాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని రెండు ముక్కలుగా చీల్చిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి ఏక్నాథ్ షిండే ప్రభుత్వంతో చేతులు కలిపిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిఫలంగా మహా సీఎం ఏక్నాథ్ షిండే అజిత్పవార్కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారు.

అంతే కాకుండా పవార్ వర్గం ఎమ్మెల్యేలు తొమ్మిది మందిని తన క్యాబినెట్లోకి తీసుకు న్నారు. ఈ అనూహ్య పరిణామాలతో మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి రాజుకుంది. ఎక్కడ చూసినా రాష్ట్రంలోని రాజకీయ పరిణామాల గురించే వాడీవేడిగా చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలో త్వరలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మారబోతున్నారంటూ వార్తలు వస్తున్నాయి. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే స్థానాన్ని అజిత్ పవార్ భర్తీ చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. త్వరలో మహా ముఖ్యమంత్రిగా అజిత్ పవార్ బాధ్యతలు చేపట్టబోతున్నారంటూ కొందరు ఇప్పటికే వ్యాఖ్యానించారు కూడా. మహా ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ కూడా ఇటీవలే మాట్లాడారు. ఆగస్టు 10 నాటికి షిండే స్థానంలోకి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న అజిత్ పవార్ వస్తారని వ్యాఖ్యానించారు. వార్తల నేపథ్యంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తాజాగా స్పందించారు. ముఖ్యమంత్రి మార్పుపై స్పష్టతనిచ్చారు.

అజిత్ పవార్ ముఖ్యమంత్రిగా ఎదగబోరని.. ఏక్ నాథ్ షిండేనే సీఎం పదవిలో కొనసాగుతారని స్పష్టం చేశారు. 'మహాకూటమి నాయకుడిగా నేను ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్ నాథ్ షిండేనే కొనసాగుతారు. ఇందులో ఎటువంటి మార్పూ ఉండదు' అని విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు.'పార్టీ కార్యకర్తలు తమ నాయకుడు సీఎం కావాలని కోరుతూ అప్పుడప్పుడు తమ అంచనాలను వ్యక్తం చేయొచ్చు. ఇది సహజం.

అయితే, ఆగస్టు 10న జరిగే సంఘటనల గురించి పృథ్వీ బాబా చెప్పిన అంచనాలు నిజం కావు. త్వరలో జరగబోయేది పెండింగ్ లో ఉన్న మంత్రివర్గ విస్తరణ. అందుకోసం సీఎం షిండే తేదీని ఖరారు చేస్తారు' అని ఫడ్నవీస్ పేర్కొన్నారు.

# వడ బలిజ కులం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




ములుగు , జులై 25:(నేటినిజం ప్రతినిధి): వడ బలిజ కులం ఆధ్వర్యంలో కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా అధ్యక్షులు గార ఆనంద్ కన్నయ్య గూడెం ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది వీరికి సంఘీభావంగా మద్దతుగా గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ వడ బలిజ కులం సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆయన అన్నారు కనీసం కులం ఆదాయం నివాసం సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం లేదు బీసీ బందు లక్ష రూపాయల స్కీమ్లో వారిని చేర్చాలని బిక్షపతి డిమాండ్ చేశారు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వడ బలిజ కుటుంబాలకు అందే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వడ బలిజ మత్స్య కార్మికులకు ఇంతవరకు ఎటువంటి ప్రభుత్వ సహాయం నష్టపరిహారం అందలేదని ఇంతవరకు పింఛన్లు కూడా లేవని విద్యార్థులకు యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేవని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వారు చాలా వెనుకబడి ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వీరు గోదావరి పరిహారక ప్రాంతాలలో మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తారని ఇప్పుడు గోదావరిపైనే ఆధారపడి జీవిస్తారని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు ఇప్పటికైనా వారి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు వారిని ఓటు వరకే ఉపయోగించుకొని వారిని తర్వాత మర్చిపోతున్నారు వాళ్ల జనాభా ములుగు జిల్లాలో 20 వేలకు పైగానే ఉన్నదని బిక్షపతి అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోర అశ్విని వెల్లల్ల రామయ్య సమ్మక్క నాగేశ్వరరావు అశోక్ గోరే వెంకటయ్య రోడ్డ మల్లికార్జున్ గోరం మాధవి బోడ రాంబాబు పిల్ల బాబు బద్ది బతకయ్య అంబర్ కాలు వినోదు బద్దిరాజు ఘోర మదనయ్య తదితరులు పాల్గొన్నారు







విశాలాక్షి సాహిత్య మాస పత్రిక
మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ - విజయవాడ
సంయుక్త ఆధ్వర్యంలో కథల పోటీ

తెలుగు కథ ఔన్నత్యాన్ని చాటి చెబుతూ విలువలకు ప్రతీకగా నిలిచే తెలుగు కథలను ఆహ్వానిస్తున్నాము. సహృదయ తెలుగు కథకులందరికీ మా స్వాగతం.

బహుమతుల వివరాలు

ప్రథమ బహుమతి రూ. 6000/-
ద్వితీయ బహుమతి రూ. 5000/-
తృతీయ బహుమతి రూ. 4000/-
ప్రత్యేక బహుమతులు రూ. 7000/- (ఒక్కో కథకు రూ. 1000/-లు చొప్పున 7 కథలకు)

- కొత్త కథ కావాలి, పాత కథలు, తిరిగి వచ్చినవి వద్దు
- డిటిపిలో 4 పేజీలు, చేతివ్రాతలో 7 పేజీలు మించరాదు
- రచనలు నేరుగా క్రింది చిరునామాకు పంపాలి మెయిల్, వాట్సప్లకు అనుమతి లేదు
- హామీ పత్రంలోనే మీ వివరాలు రాయాలి. కథ మీద రాయకండి.
- ఒకరు ఒక కథ మాత్రమే పంపాలి.
- విశాలాక్షి ద్విదశాబ్ది ఉత్సవాల్లో విజేతలకు బహుమతులతో పాటు జ్ఞాపికలతో సత్కారం
- మరింత సమాచారం కోసం సం॥ 800 856 2742 వాట్సప్ మెసేజ్ మాత్రమే.

కథలు చేరవలసిన చివరి తేది 19-08-2023

రచనలు పంపవలసిన చిరునామా
VISALAKSHI MASA PATHRIKA
D.No. 27-5-487, Padmavathi Nagar,
Balaji Nagar Ext,Nellore - 524002.
Cell : 800 856 2742

# గడిచిన ఐదేండ్లలో మొండి బకాయిలే దాదాపు రూ.11 లక్షల కోట్లు

-వెల్లడించిన ఆర్బీఐ గణాంకాలు

న్యూఢిల్లీ, జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); రుణాలివ్వడం.. వాటిని వసూలు చేయలేక రైటాఫ్ చేయడం బ్యాంకింగ్ రంగంలో ఏటా జరిగే తంతుగానే తయారైంది. పేద, మధ్యతరగతి వర్గాలు ఈఎంఐలు చెల్లించకపోతే నోటీసులు, జప్తులతో విరుచుకుపడే బ్యాంకర్లు.. కార్పొరేట్ల విషయంలో మాత్రం సైలెంట్ అయిపోతున్నారు. ఏటేటా జరుగుతున్న ఈ లోన్ రైటాఫ్‌ల్లో కార్పొరేట్ల మొండి బకాయిలే ఎక్కువగా ఉండటం ఇందుకు నిలువెత్తు నిదర్శనం. అయితే కారకులెవరైనా నష్టపోతున్నది మాత్రం సగటు ప్రజానీకమే. నిజాయితీగా రుణాలు చెల్లిస్తున్నా.. అప్పు మాత్రం పుట్టట్లేదు మరి. దేశీయ బ్యాంకింగ్ రంగంలో లోన్ రైటాఫ్‌లు మళ్లీ పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం (2022-23) రూ.2,09,144 కోట్ల మొండి బకాయిల రైటాఫ్ జరిగింది. ఈ మేరకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద కోరిన వివరాలకుగాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజాగా తెలియజేసింది. దీంతో గడిచిన ఐదేండ్లలో రైటాఫ్‌లు రూ.10.57 లక్షల కోట్లకు చేరాయి. అయితే ఖాతా పుస్తకాల బరువును తగ్గించుకునేందుకే ఇదంతా అని, రుణాల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని బ్యాంకర్లు చెప్తున్నా.. అంతిమంగా నష్టాల నుంచి మాత్రం తప్పించుకోలేకపోతున్నారు.

## వసూళ్లు అంతంతే..

ఇచ్చిన రుణాలను తర్వాత వసూలు చేసుకుంటామంటూ ముందుగా రైటాఫ్‌లకు దిగుతున్న బ్యాంకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. రికవరీ మొత్తాలను చూస్తేనే ఇది అర్థమవుతున్నది. గడిచిన మూడేండ్ల విషయానికే వస్తే.. 2020-21 నుంచి 2022-23 వరకు బ్యాంకులు రూ.5,86,891 కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. కానీ వసూలైంది రూ.1,09,186 కోట్లే. అంటే రికవరీ రేటు కేవలం 18.60 శాతంగానే ఉన్నది. 2020-21లో రూ.30,104 కోట్లు, 2021-22లో రూ.33,534 కోట్లు, 2022-23లో రూ.45,548 కోట్లుగా ఉన్నాయి.

## రైటాఫ్‌లు చేయడం వల్లే..

బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిలు గణనీయంగా తగ్గుతున్నాయంటూ ఇటీవలికాలంలో బ్యాంకర్లు గొప్పలు చెప్పుకుంటున్నది చూస్తూనే ఉన్నాం. అయితే లోన్ రైటాఫ్‌లే ఇందుకు కారణమని నిపుణులు చెప్తున్నారు. అందుకు తగ్గట్టు గణాంకాలూ ఉన్నాయి మరి. లోన్ రైటాఫ్‌ల నేపథ్యంలో మొత్తం రుణాల్లో బ్యాంకర్ల స్థూల నిరర్థక ఆస్తుల (జీఎన్‌పీఏ) నిష్పత్తి పదేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ ఈ ఏడాది మార్చి ఆఖరు నాటికి 3.9 శాతానికి దిగింది. 2017-18లో రూ.10.21 లక్షల కోట్లుగా ఉన్న జీఎన్‌పీఏ.. 2022-23కల్లా రూ.5.55 లక్షల కోట్లకు వచ్చినట్టు బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి. వాస్తవానికి ఈ రైటాఫ్‌లు లేకపోతే జీఎన్‌పీఏ నిష్పత్తి 7.47 శాతంగా ఉండేదని ఎక్స్‌పర్ట్స్ పేర్కొంటున్నారు.

-2021-22లో లోన్ రైటాఫ్‌లు రూ.1,74,966 కోట్లు

-2020-21లో రూ.2,02,781 కోట్లు

-2012-13 నుంచి ఇప్పటిదాకా లోన్ రైటాఫ్‌ల విలువ రూ.15,31,453 కోట్లు

-గడిచిన మూడేండ్లలో దేశీయ బ్యాంకింగ్ రంగంలో జరిగిన లోన్ రైటాఫ్‌ల్లో ప్రభుత్వ బ్యాంకుల వాటానే సుమారు 62.45 శాతం

-2020-21 నుంచి 2022-23 వరకు పీఎస్‌యూ బ్యాంకులు రూ.3,66,380 కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి

## లోన్ రైటాఫ్ అంటే?

బ్యాంకు లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) నుంచి రుణం తీసుకున్నవారు 90 రోజులు, అంతకంటే ఎక్కువకాలంపాటు దాన్ని చెల్లించడంలో విఫలమైనప్పుడు.. సదరు అప్పు ఇచ్చిన సంస్థ ఆ లోన్‌ను నిరర్థక ఆస్తి (ఎన్‌పీఏ లేదా మొండి బకాయి)గా ప్రకటిస్తుంది. దీన్ని ఖాతా పుస్తకాల నుంచి తొలగించడమే లోన్

## రైటాఫ్ చేస్తే ఏం జరుగుతుంది?

రుణాన్ని రైటాఫ్ చేయడం అంటే.. అసెట్ బుక్ నుంచి దాన్ని తొలగించినట్టే. అంతేగాక రుణం వసూలు చేసేందుకున్న అవకాశాలు చాలాచాలా తక్కువని రుణదాతలు (బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు) అంగీకరించినట్టే. ఈ రుణాన్ని నష్టంగా రుణదాతలు నమోదు చేసుకుంటారు. సంస్థ లాభాల్లో నుంచి ఆ మొత్తాన్ని మినహాయిస్తారు. దీనివల్ల పన్ను భారం తగ్గుతుందని రుణదాతలు చెప్తున్నారు. అయితే ఎన్‌పీఏల వసూలు ప్రక్రియ కొనసాగుతుందని అంటున్నా.. ఆశించిన స్థాయిలో మాత్రం ఫలితం ఉండదని బ్యాంకింగ్ రంగ వర్గాలు పేర్కొంటున్నాయి.

# లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం: మాజీ ప్రధాని దేవగౌడ

బెంగుళూరు, జులై 25: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో జనతాదళ్(సెక్యులర్) ఒంటరిగా పోటీ చేయనున్నది. ఈ విషయాన్ని ఆ పార్టీ నేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ తెలిపారు. ఎన్డీఏతో ఎటువంటి కూటమి ఉండదని ఆయన స్పష్టం చేశారు. బెంగుళూరులో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తుందని, అయిదు లేదా ఆరు లేదా ఒక్క సీటు గెలిచినా పర్వాలేదని దేవగౌడ తెలిపారు. బలంగా ఉన్న చోటే తమ అభ్యర్థుల్ని నిలబెడతామన్నారు. అయితే దేవగౌడ కుమారుడు, మాజీ సీఎం కుమారస్వామి.. కొన్ని రోజుల క్రితం వచ్చే ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేయనున్నట్లు వెల్లడించిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్‌ను ఢీకొనేందుకు బీజేపీతో పొత్తు పెట్టుకోనున్నట్లు కుమారస్వామి తెలిపారు. అయితే దానికి విరుద్ధంగా దేవగౌడ కామెంట్ చేశారు. తాజాగా జరుగుతున్న కర్నాటక అసెంబ్లీ సమావేశాలను జేడీఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు బాయ్‌కాట్ చేశారు. పది మంది బీజేపీ నేతల్ని సస్పెండ్ చేయడంతో ఆ రెండు పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

# కొట్టె శ్రీను మృతదేహానికి ఘననివాళులు



ఖమ్మం, జులై 25: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో 36వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు వెంకట్ నారాయణ మేస్త్రి బంధువైన కొట్టే శ్రీను(సుతారి మేస్త్రి) దురదుష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఆయన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మదూరి సైదారావు, కంచర్ల దయాకర్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన బీసీలకు ఆర్థికసహాయం అందించాలని డిఆర్‌ఓకి వినతిపత్రం

– అవకతవకలు జరిగిన అర్హులకు అన్యాయం చేయొద్దని తెలుగుదేశం పార్టీ డిమాండ్



ఖమ్మం, జులై 25: (నేటినిజం ప్రతినిధి): తెలుగుదేశంపార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో డిఆర్‌ఓని కలిసి బి.సి.సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అర్హులందరికీ ఇవ్వాలని మేమరాండమ్ ఇవ్వడం జరిగింది. బి.సి. కులాలో, కులవృత్తులు చేసుకొనే కొన్ని కులాల వారికి, మాత్రమే బి.సి. సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామని అర్హులైన వారిని దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే మన పార్లమెంటు పరిధిలో అనేకమంది బిసి సోదరులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అధికారు లు విచారణలో అధికార పార్టీ నాయకుల జోక్యంతో అవకతవకలు జరిగి అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని కొన్ని మండలాల నుండి టీడీపి నాయకుల దృష్టికి తీసుకువచ్చారని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులైన బిసి సోదరులకు సహాయం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్, అరెం రామయ్య, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, నాగార్జున శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చుండూరు రాజరాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, పృధ్వి, రావుట్ల సత్యానారాయణ, నున్న నవీన్, కృష్ణ ప్రసాద్, కాసాని బ్రహ్మం, బోయిన వెంకన్న, గోపి, రవి, పాల్గొన్నారు.

# ఘనంగా బిసి ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య జన్మదిన వేడుకలు

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : బిసి ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అనంతయ్య జన్మదిన వేడుకలు బిసి భవన్ లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారయణ ఆద్వర్యం లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎర్ర సత్యనారయణ మాట్లాడుతూ బిసి సమస్యలపై అనంతయ్య రాజీలేని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. తన పోరాటాలను ఇలాగే కొనసాగిస్తూ మునుముందు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పగడాల సుదాకర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వేముల రామ కృష్ణ, బాలయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతయ్యను శాలువాతో సత్కరించారు. అనంతరం అనంతయ్య చప్పట్ల మద్య కేకు కట్ చేసారు.

# మేఘాలయా ముఖ్యమంత్రి ఆఫీస్‌పై ఆందోళనకారుల రాళ్ల దాడి



తురా జూలై 25 : : మేఘాలయా ముఖ్యమంత్రి కన్రాడ్ సంగ్మా ఆఫీస్‌పై ఆందోళనకారులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. దీంతో తురాలోని సీఎం ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆందోళనకారుల దాడిలో ఐదుగురు భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. తురాలో శీతాకాల రాజధాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు ఆందోళనకారులు సీఎం కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కార్యాలయంపై రాళ్లవర్షం కురిపించారు. ఆ సమయంలో సీఎం సంగ్మా ఆఫీసులో ఉండటం గవనార్హం. అయితే ఆయనకు ఎలాంటి హానీ జరగలేదు. ఆందోళనకారులు రోడ్డును దాగ్బందించడంతో సీఎం సంగ్మాతోపాటు ప్రజారోగ్య ఇంజినీరింగ్ శాఖ మంత్రి ఎన్ మరాక్ కూడా ఆఫీస్‌లోనే ఉండిపోయారు. తురాను శీతాకాల రాజధానిగా చేయాలని డిమాండ్ చేస్తూ గారో హిల్స్‌కు చెందిన వివిధ సంఘాలు గత 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నాయి. దీంతో ఏసీహెచ్ఐకే, జీహెచ్ఎస్ఎంసీ వంటి పౌర సంఘాలతో చర్చలు జరిపేందుకు సీఎం తురా చేరుకున్నారు. ఇరు పక్షాల మధ్య చర్చలు జరుగుతుండగానే ఆందోళనకారులు సీఎం కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. కాగా, ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉన్నదని అధకారులు తెలిపారు.

# మణిపూర్ అల్లర్ల ఘటనలో నేరస్థులకు ఉరి శిక్ష వేయాలి

– బిజెపి నేత విజయశాంతి డిమాండ్

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ బీజేపీలో ఆ పార్టీనేత విజయశాంతి చేసిన ట్వీట్స్ కలకలం రేపుతున్నాయి. మణిపూర్ అల్లర్ల ఘటనలో నేరస్థులకు ఉరి శిక్ష వేయాలని రాములమ్మ డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన యావత్ దేశం సిగ్గుతో తల దించుకునేలా ఉందని విజయశాంతి అన్నారు. అయితే మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా విజయశాంతి ట్వీట్ ఉందని సొంత పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. అలాగే తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మాజీ సీఎం కిరణ్‌ను పిలవటాన్ని కూడా రాములమ్మ తప్పుబట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బహిరంగ సభ నుంచి మధ్యలోనే విజయశాంతి వెళ్ళిపోయారు. బండి సంజయ్‌ను అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించటాన్ని కూడా బీజేపీ నేత తప్పుబట్టారు. దీంతో విజయశాంతి తీరుపై బీజేపీ నేతలే చర్చించుకునే పరిస్థితి నెలకొంది. స్వపక్షంలో విపక్షం మాదిరి విజయశాంతి వ్యవహరిస్తున్నారని కమలం పార్టీలో నేతలు చర్చించుకుంటున్నట్లు సమాచారం.

# వ్యాధుల వ్యాప్తికి అనుకూలమైన సమయం.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

-రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి

వికారాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: వివిధ రకాల వ్యాధి కారకాల పెరుగుదల వ్యాప్తికి, అనుకూలమైన సమయం అని దీని కారణంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఇందుకుగాను ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి సూచించారు. ఈ సమయములో వేడి లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని, ముఖ్యంగా వీధి వ్యాపారుల నుండి పచ్చి లేదా తక్కువ ఉడికించిన ఆహారాన్ని తినడం మానుకోవాలని, తినడానికి ముందు పండ్లు కూరగాయలను శుభ్రమైన నీటితో బాగా కడుక్కోవాలి అన్నారు. అదేవిధంగా మంచి వ్యక్తిగత పరిశుభ్రతను, హ్యాండ్ వాష్ పద్ధతులను పాటించాలని, నిద్రపోయేటప్పుడు దోమల నిరోధకాలు, దోమతెరలను ఉపయోగించాలని, దోమకాటును తగ్గించడానికి పొడవాటి చేతుల దుస్తులు ధరించాలన్నారు. దోమల అభివృద్ధిని నిరోధించడానికి పరిసర ప్రాంతం చుట్టూ నిలిచిపోయిన నీటిని తొలగించాలని, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులతో దూరముగా ఉండాలని, ధగ్గినప్పుడు లేదా తుమ్మేటప్పుడు నోరు, ముక్కును కప్పి ఉంచడం ద్వారా మంచి శ్వాస కోస పరిశుభ్రతను పాటించాలని సూచించారు. సబ్బు నీటితో తరచుగా చేతులు కడుక్కోవాలని లేదా హ్యాండ్ శానిటైజర్ ను ఉపయోగించాలని, అంటు వ్యాధులు, గాయాలను నివారించడానికి వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాల గుండా నడవటం మానుకోవాలన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి మాట్లాడుతూ సమతుల్య ఆహారము, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం ద్వారా రోగనిరోధక శక్తిని మంచి గాలి ఉండేలా చూసుకోవాలన్నారు. తడిగా లేదా సరిగా గాలిలేని ప్రదేశాలలో ఉండకుండా చూసుకోవాలని, వర్షాల సమయంలో గొడుగులు, రైన్ కోట్లు తీసుకెళ్లాలని కోరారు. ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేదా పల్లె దావకానాలను సందర్శించాలని సూచించారు. ప్రజలు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ఆరోగ్యానికి కాపాడుకోవడానికి వర్షాకాలంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరమని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ కార్యదర్శి సాయి చౌదరి ప్రజలకు సూచించారు.

# ఐఎన్టియుసి సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్యదర్శిగా నరుకుల అప్పారావు



హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా కార్యదర్శిగా కిష్టారం గ్రామానికి చెందిన నరుకుల్ల అప్పారావుని నియమిస్తూ ఐఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్ గారు హైదరాబాదులోని కేంద్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. దీనిని ఉద్దేశించి అప్పారావు మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి గారికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నున్న రామకృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున , పనులు ఆగిపోవడం వల్ల రెక్కడి తేగానే డొక్కాడని భవన నిర్మాణ కార్మికులు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా నగర్ బీసీ భవన్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కార్మికుడికి 5వేల రూపాయల నగదు, ఒక నెలకు సరిపోను నిత్యవసర సరుకులు అందించిఆదుకోవాలని, ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్నకార్మికులకు పునరావాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తున్నభవన నిర్మాణ కార్మికులకు, రాష్ట్ర ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించే ఇవ్వాలని , కార్మికుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యా, వైద్యం అందించాలని , కార్మికులకు ప్రమాద బీమా పథకానికి 10 లక్షల రూపాయలు కేటాయించాలని కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు..

# కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాపై హై కోర్టులో అనర్హత వేటు

-వనమాకు రూ. 5 లక్షల జరిమానా విధించిన హైకోర్టు

- 2018 నుంచి ఎమ్మెల్యే గా జలగం ను ప్రకటిస్తూ కోర్టు తీర్పు

హైదేరంబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కొత్తగూడెం ఎమ్మెల్యే అఫిడవిట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తీర్పునిచ్చింది. దీంతో రెండో స్థానంలో నిలిచిన జలగం వెంకట్రావును కోర్టు ఎమ్మెల్యేగా ప్రకటించింది. జలగం వెంకట్రావు కూడా బీఆర్ఎస్ నేత కావడం గమనార్హం. 2018 ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లోకి జంప్ అయ్యారు. బీఆర్ఎస్ తరపున జలగం వెంకట్రావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వర రావు గెలుపును సవాల్ చేస్తూ జలగం వెంకట్రావు 2018లో హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు నివేదిక సమర్పించారని జలగం ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర విచారణ అనంతరం వనమా వెంకటేశ్వర రావు ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. సమీప అభ్యర్థిగా జలగం వెంకట్రావును కోర్టు విజేతగా ప్రకటించింది. తప్పుడు అఫిడవిట్ సమర్పించినందుకు గాను వనమాకు రూ .5 లక్షల జరిమానా విధించడంతో పాటు 2018 నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా అర్హుడు కాదంటూ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది.

# బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అనర్హత పిటిషన్ విచారణపై సుప్రీంలో బీఆర్ఎస్ ఎంపీకి ఊరట లభించలేదు. అనర్హత పిటిషన్‌పై హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ బీబీ పాటిల్ వేసిన పిటిషన్‌ను సుప్రీం తోసిపుచ్చింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎంపీగా బీబీ పాటిల్ గెలుపొందారు. అయితే నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందున బీబీ పాటిల్ ఎంపిక చెల్లదంటూ కె.మదనమోహన్ రావు అనే వ్యక్తి తెలంగాణ హైకోర్టులో (పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రోజువారీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. అయితే హైకోర్టు ఆదేశాలను బీబీ పాటిల్ సుప్రీంలో సవాలు చేశారు. బీఆర్ఎస్ ఎంపీ పిటిషన్‌పై ఈరోజు (మంగళవారం) సుప్రీంలో విచారణకు రాగా.. బీబీ పాటిల్ వాదనల్లో మెరిట్స్ లేనందున పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తీర్పునిచ్చింది.


ఆహ్వానం

ప్రముఖ రచయిత డా. ఎం. ప్రభాకర్ రచించిన

"వీరులు వైద్యులు విద్వాంసులు"

పుస్తకావిష్కరణ సభ

వేదిక: శ్రీరామ పంక్షన్ హాల్, గాందీనగర్, విజయవాడ.

తేదీ: 29-07-2023. శనివారం ఉ. 10.30 గం.లకు

:ముఖ్య అతిథి-పుస్తకావిష్కరణ:

గౌ: మాన్యశ్రీ శ్రీ రామ నాథ్ ఠాగూర్ ఎం.పి. (రాజ్యసభ)

(బీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కీ.శే. కర్పూరీ ఠాగూర్ కుమారులు)

:తొలిప్రతి స్వీకారం:

గౌ: శ్రీ బి. రామారావు I.A.S. (Retd)

సి.ఇ.ఓ. రైతు సాధికారిత సంస్థ

:ప్రత్యేక అతిధులు:

శ్రీ కె.వి. మోహనరావు, I.P.S

శ్రీ ఎం. రవీంద్రనాథ్ బాబు, I.P.S.

శ్రీ డి. అమయ్ కుమార్, I.A.S.

శ్రీ ఎం. శ్రీనివాసరావు, Spl. Dy. Collector

శ్రీ దుగ్యాల అశోక్, S.P.(Retd

శ్రీ ఎం. సూర్యనారాయణ, DRO(R)

డాక్టర్ ఎస్. సారంగపాణి, Prinicipal(R),Govt. A.M. college

శ్రీ కె. సురేంద్రబాబు, J.D.(Treasury)

: గౌరవ అతిధులు:

శ్రీ జి. లక్ష్మీ నరసయ్య, ప్రముఖ కవి-విమర్శకులు

శ్రీ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి

శ్రీ రాప్రోలు సుదర్శన్, (అరసం-తెలంగాణ)

శ్రీ సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, సీ. పాత్రికేయులు

శ్రీ నారు, ప్రముఖ కార్టూనిస్టు

పుస్తక పరిచయం:

శ్రీ వనపట్ల సుబ్బయ్య

ప్రముఖ కవి-నాగర్ కర్నూల్

సభాధ్యక్షులు:

శ్రీ అన్నవరపు బ్రహ్మయ్య, పాత్రికేయులు-సంపాదకులు

స్వాగతం:

శ్రీ మల్లాపురం కనకారావు, డైరక్టర్ :ఎపి ఎన్.బి. కార్పొరేషన్

నోట్: మధ్యాహ్నం విందు భోజనం.

- N E W S -

(Nayee brahmin Employees Welfare Servicess)

# దళితులకు ఆణిముత్యం లాంటిది దళితబంధు

## - ఎమ్మెల్యే ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి):



దళితయువతీ యువకుల నైపుణ్యాలను, పట్టుదలతో స్వయం ఉపాధితో పైకి రావాలనేదే ఉద్దేశంతోనే దళిత బంధు పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు.వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణంలో ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రూరల్ మండలానికి చెందిన నూకలమర్రి గ్రామం వారి సిరి సెంట్రింగ్ వర్క్స్ మరియు చెందుర్తి మండలంలోని కిష్టంపేట కు చెందిన మహాలక్ష్మి హైడ్రాలిక్ సర్వీసింగ్ సెంటర్ లను శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ రమేష్ మాట్లాడుతూనియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళిత బంధు ప్రత్యేకం అని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంభనకు ఈ పథకం ఎంతో కృషి చేస్తుందన్నారు. సీ.ఎం. కేసీఆర్ 110 కోట్లతో 1100 యూనిట్లనునియోజకవర్గానికి శాసనసభ్యులకు మంజూరు చేశారని వాటిని కూడా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీ.ఎం.కేసీఆర్ కి మనందరి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, జెడ్.పి.టి.సి యేష వాణి, ఎం.పి.పి భైరగోని లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్లు ఆకుల దేవరాజం, పొన్నాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎం.పి.టి.సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు జగన్‌కు బిగ్ ఝలక్..

## -పార్టీ మారే యోచనలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్?

అమరావతి జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వానాకాలంలో తూర్పుగోదావరి జిల్లా రామచంద్ర పురం రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. అధికార పార్టీలో కుమ్ములాటలు బజారున పడ్డాయి. గత కొద్ది రోజులుగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్-ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మధ్య తలెత్తిన విభేదాలు ప్రస్తుతం తారాస్థాయికి చేరాయి. బహిరంగంగానే మీడియా ఎదుట ఒకరి మీద ఒకరు ఆరోపణలు, విమర్శలు గుప్పించుకుంటున్నారు. ఇటీవల ఈ పంచాయితీ తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్‌కు చేరింది. అక్కడ స్వయంగా ముఖ్యమంత్రి జగనే (జోక్యం పుచ్చుకుని నచ్చజెప్పినా ఏ మాత్రం సద్దుమణగకపోగా ప్రస్తుతం మరింత హాట్ హాట్‌గా నడుస్తోంది. మంత్రి-ఎంపీ మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు కేడర్‌ను అయోమయంలో పడేయడమే కాకుండా అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది.మరోసారి హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో ఎంపీ బోస్, ఆయన తనయుడు తాడేపల్లికి చేరుకున్నారు. తొలుత ముఖ్యమంత్రి జగన్‌తో భేటీ అవుతారని భావించారు. కానీ చివరి నిమిషంలో తూర్పుగోదావరి జిల్లా ఇంఛార్జ్ మిథున్‌రెడ్డితో తండ్రీకొడుకులిద్దరూ సమావేశం అయ్యారు. ఈ భేటీలో మిథున్‌రెడ్డి.. బోస్ తీరును తప్పుపట్టినట్లుగా తెలుస్తోంది. సీనియర్ లీడర్ అధిష్ఠానాన్ని ధిక్కరించేలా వ్యవహరించొద్దంటూ సూచించినట్లు సమాచారం.

# హరితహారంలో మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

## -రక్తదానం చేయండి - ప్రాణాలను కాపాడండి

## -టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు.మంగళవారం రోజున లాయక్ పాషా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు ఆనంద రెడ్డి ఆసుపత్రిలో సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, బ్రెడ్ అందజేశారు . గ్రీన్ చాలెంజ్ హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు. జర్నలిస్టులంతా బింగి మహేష్ ఫంక్షన్ హాల్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశం గా, సామాజిక దృక్పథంగా భావించాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడితేనే మానవ మనుగడకు సార్థకత ఉంటుందని అన్నారు. రక్తదానం చేసిన యువకులకు బ్లడ్ బ్యాంకు యాజమాన్యం ద్వారా సర్టిఫికెట్లు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచిన హోమ్ గార్డ్స్

## -అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన హోమ్ గార్డ్ ఎస్.కె . సుబాని కుటుంబానికి తోటి హోంగార్డ్ లు బాసటగా నిలిచి స్వచ్చందంగా తమ ఒక రోజు వేతనం రూ. 1,48,000 వారి కుటుంబా సభ్యులకు మంగళవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. .

పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి, హోమ్ గార్డ్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ రవిందర్, దేవరాజ్,రవీందర్,పౌర్ణమి ఇక్బల్ ,సుబాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

# పంచ సూత్రాలకు ఆకర్షితులై పలువురు ఐపీసీలో చేరిక

## -ఐపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఐపిసి పంచ సూత్రాలైన మాతృ ప్రేమతో పరిపాలన ప్రతి మనిషికి విద్యా వైద్యం ఉచితం భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం మానవసేవే మాధవసేవ లకు ఆకర్షితులై సంఘ సేవకులు రాజకీయ చైతన్యం కలిగిన యువకులు ఐపిసి పార్టీలో చేరుతున్నట్లు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు తెలిపారు. మంగళవారం బషీర్బాగ్ లిబర్టీ ప్లాజా లో ఐపీసీ క్యాంప్ ఆఫీస్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుదేవ రావు ఆధ్వర్యంలో అచ్చంపేటకు చెందిన పలువురు ఐపిసి పార్టీలో చేరారు. వీరికి ఐపిసి పార్టీ జాతీయ అధ్యక్షుడు కెబీ శ్రీధర్ పార్టీ కండవాని కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ ఐపిసి పంచ సూత్రాలకు ఆకర్షితులై తాము చేరుతున్నట్లు మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి మరింత మంది చేరుతున్నట్లు తెలిపారు.




# రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ గా వసంత్ కుమార్




రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): కరాటే అసోసియేషన్ఆఫ్ఇండియా అనుబంధ సంస్థఅయినతెలంగాణఅసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే డో వారు ఇటీవల కరీంనగర్ తారక హోటల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ గా తనను తిరిగి ఎంపిక చేసినట్లు ఒకినావా కరాటే సంస్థల అధినేత షిహాన్ కె . వసంత్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమములో రాష్ట్ర అసోసియేషన్ కన్వీనర్ చల్లా హరిశంకర్ చీఫ్ ప్యాట్రన్ సి . రాజు ( సిని నిర్మాత ) రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ఇ . శ్రీనివాస్ , సెక్రటరి నరేందర్ , సాయికుమార్ ట్రెజరర్ , సీనియర్ కరాటే ఇన్స్పెక్టర్లు , గౌరు రాజిరెడ్డి , కె . మొండయ్యా , సురభి వేణుగోపాల్ , ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరి జి . జనార్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు. తనను నియమించడం పట్ల రాష్ట్ర కార్యవర్గం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణపై సస్పెన్షన్ వేటు

అమరావతి జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణపై జగన్ సర్కార్ వేటు వేసింది. సూర్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం ప్రొసీడింగ్ విడుదల చేసింది. సూర్యనారాయణపై క్రమశిక్షణా చర్యలు పూర్తిగా తీసుకునే వరకూ సస్పెన్షన్ ఉత్తర్వులు కొనసాగుతాయని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్ ప్రొసీడింగ్స్‌ను విడుదల చేశారు. 2023, మే 30వ తేదీన విజయవాడ పటమట పోలీస్ స్టేషన్‌లో రిజిస్టర్ అయిన ఓ కేసులో ఏ-5గా సూర్యనారాయణ ఉన్నారు.

2019 నుంచి 2021 మధ్య కేఆర్ సూర్యనారాయణ, మెహర్ కుమార్, సంధ్య, వెంకట చలపతి, సత్యనారాయణలతో కలిసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆరోపణలు ఉన్నాయి. సూర్యనారాయణ మినహా మిగిలిన నలుగురిని కస్టడీలోకి తీసుకొని విచారించగా.. ఏ-5 సూర్యనారాయణతో కలిసి వారు కుట్ర చేసిన వివరాలు ప్రొసీడింగ్స్‌లో వెల్లడించారు. ఏపీ కమర్షియల్ ట్యాక్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సూర్యానారాయణతో కలిసి ఇతర నిందితులు భారీ మొత్తంలో వ్యాపారులు నుంచి తనిఖీల పేరుతో డబ్బులు వసూలు చేశారని తెలిపింది. సూర్యనారాయణ ఉద్యోగంలో కొనసాగితే విచారణ సజావుగా సాగదని ప్రభుత్వనికి కూడా హాని కలిగే అవకాశం ఉందంటూ ప్రొసీడింగ్స్‌లో పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే విచారణకు సహకరించకపోవడంతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ ఆర్డర్ విడుదల అయిన నాటి నుంచి ఆయనపై క్రమశిక్షణా చర్యలు పూర్తయ్యే వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సస్పెన్షన్ కాలం మొత్తం హెడ్ క్వార్టర్‌ను ముందస్తు అనుమతి లేకుండా వదలకూడదంటూ ఉత్తర్వుల్లో తెలిపింది.

# మణిపూర్ హింసకాండ ఘటనపై మోడీ సమాధానం చెప్పాలి




రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): మణిపూర్ స్త్రీల పట్ల జరిగిన హింసకాండ సంఘటనకు శాంతి చర్యలకు పీఎం నరేంద్ర మోడీ తక్షణమే పార్లమెంట్ లో సమాధానం చెప్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షులు సుతారి రాములు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని మణిపూర్ లో కుకీ తెగకు చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన దారుణ ఘటనపై అక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి సమస్యలు పరిష్కారం కొరకు శాంతిని నెల కొల్పలని సిపిఐ పట్టణంలోని బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేపట్టి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాము లు మాట్లాడుతూ మే 4 న మణిపూర్ లో జరిగిన ఘటనను నిందితులను అరెస్టు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, అక్కడ ప్రజలు ఇంకా భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.. హింసకాండకు బాధ్యత వహించి కేంద్ర ముఖ్యమంత్రి బీరం సింగ్ వెంటనే రాజీనామా చేయాలని వారు అన్నారు

# నూతన సీఐలు పి.కరుణాకర్, వై కృష్ణ కుమార్‌లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



రాజన్న సిరిసిల్ల, జులై 25:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ సీఐ పి కరుణాకర్, వేములవాడ రూరల్ సీఐ వై. కృష్ణ కుమార్, రూరల్ ఎస్ఐ ఎం మారుతి, చందుర్తి ఎస్ఐ అశోక్ లు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, తన సంపూర్ణ సహకారం మీకు అన్ని వేళలా వుంటుందని తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి ఎమ్మెల్యే రమేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.

# ఫారం-6,7,8ల ద్వారా సమర్పించిన దరఖాస్తులను వేగవంతం చేసి త్వరగా పరిష్కారించాలి




ఖమ్మం, జులై 25: (నేటినిజం ప్రతినిధి): ఎలక్టోరల్ కు సంబంధించి, ఫారం-6,7,8ల ద్వారా సమర్పించిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, త్వరిగతిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో దరఖాస్తుల పరిష్కార ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాల వారిగా దరఖాస్తులు, పరిష్కారం, పెండింగ్ దరఖాస్తుల పై సమీక్ష చేశారు. దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి, ఎన్నికల కమిషన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఫారం-6 క్రింద 33933 దరఖాస్తులు అందగా, 28427 దరఖాస్తుల పరిష్కారం చేసినట్లు, 5506 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. ఫారం-7 క్రింద 11511 దరఖాస్తులు రాగా, 6798 దరఖాస్తుల పరిష్కారం కాగా, 4713 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు, అలాగే ఫారం-8 క్రింద 24772 దరఖాస్తులు రాగా, 20167 దరఖాస్తులు పరిష్కరించినట్లు, 4607 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, త్వరితగతిన పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు, ఎన్నికల కమిషన్ పోర్టల్ లో అప్లోడ్ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఎస్డీసి దశరథ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సమీపిస్తున్న వేళ దూకుడు పెంచిన తెలంగాణ బీజేపీ

## -నాంపల్లి బీజేపీ కార్యాలయంలో పోల్ వార్ రూం ఏర్పాటు

హైదరాబాద్ జూలై 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ బీజేపీ దూకుడు పెంచింది. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పరిపాలన తీరుపై సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు బీజేపీ రంగం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా నాంపల్లి బీజేపీ కార్యాలయంలో పోల్ వార్ రూం ఏర్పాటు చేసింది. పోల్ వార్ రూం ఇంచార్జ్‌గా బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి జాఫర్ ఇస్లాంను నియమిస్తూ బీజేపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. అలాగు ప్రజలకు దగ్గరయ్యేందుకు మీడియా స్ట్రాటజీ టీంను ఏర్పాటు చేసింది. మీడియా స్ట్రాటజీ టీం ఇంచార్జ్‌గా జాతీయ నేత శ్వేతను నియమించగా.. ఎంపీ ధర్మపురి అర్వింద్, యోగానందకు సోషల్ మీడియా బాధ్యతలు అప్పగించారు. అలాగే పార్టీ సీనియర్ నేత ఇంద్రసేనారెడ్డి, చింతలకు సమన్వయ బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రత్యేకంగా 22 కమిటీలను ఏర్పాటు చేశారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.